




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 180 | ది.18-10-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 180 | Date : 18-10-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |


## నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణమే తన విజన్
# మధ్యప్రదేశ్ సీఎంకు ఏపీ అభివృద్ధిని వివరించిన చంద్రబాబు

**సీఎం చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి**

- అమరావతి నిర్మాణం, రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలపై వివరించిన చంద్రబాబు
- మోహన్ యాదవ్‌కు స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి నారా లోకేశ్
- మధ్యప్రదేశ్ సీఎంకు తన యువగళం పాదయాత్ర పుస్తకాన్ని అందించిన లోకేశ్
- తన పాదయాత్ర అనుభవాలను మోహన్ యాదవ్‌తో పంచుకున్న నారా లోకేశ్





**అమరావతి, అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శనివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా ఈ భేటీ సాగింది. ఈ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం సహా రాష్ట్రంలో తాము చేపట్టబోతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి చంద్రబాబు, మోహన్ యాదవ్‌కు సమగ్రంగా వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంబంధించిన తన విజన్, ప్రణాళికలను ఆయనతో పంచుకున్నారు. అంతకుముందు, ముఖ్యమంత్రి నివాసానికి విచ్చేసిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌కు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ భేటీలో లోకేశ్ కూడా పాలుపంచుకున్నారు. తాను ఇటీవలే పూర్తిచేసిన 'యువగళం' పాదయాత్ర విశేషాలతో కూడిన పుస్తకాన్ని ఆయన మోహన్ యాదవ్‌కు బహూకరించారు. తన పాదయాత్ర అనుభవాలను, ప్రజల నుంచి వచ్చిన స్పందనను, రాష్ట్ర సమస్యలపై తాను చేసిన అధ్యయనాన్ని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రికి లోకేశ్ వివరించారు.

# జనసేన అభ్యర్థుల తొలి జాబితా వచ్చేసింది

**విజయవాడ మేయర్ అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణ పేరు ఖరారు**

- స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన తొలి జాబితా విడుదల
- ఏలూరు మేయర్ బరిలో రెడ్డి అప్పలనాయుడు
- 12 మున్సిపాలిటీలకు ఛైర్మన్ అభ్యర్థులను ప్రకటించిన పార్టీ
- పొత్తులో భాగంగా 4 కార్పొరేషన్లు, 21 మున్సిపాలిటీలలో జనసేన పోటీ



**అమరావతి,అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** ఏపీలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం జనసేన పార్టీ తన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. అధికార కూటమిలో పొత్తుల సర్దుబాటులో భాగంగా తమకు కేటాయించిన స్థానాల్లో పోటీ చేసే మేయర్, మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థుల పేర్లను శనివారం అధికారికంగా ప్రకటించింది. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఈ జాబితాను విడుదల చేశారు. రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణ పేరును జనసేన ఖరారు చేసింది. అదేవిధంగా ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా రెడ్డి అప్పలనాయుడును బరిలోకి దించుతున్నట్లు వెల్లడించింది. **వీరితో పాటు 12 మున్సిపాలిటీలకు ఛైర్మన్ అభ్యర్థుల పేర్లను కూడా పార్టీ ప్రకటించింది..** అమలాపురం: నల్ల శ్రీధర్,చిలకలూరిపేట: తోట రాజేశ్వరి , గొల్లప్రోలు: కదారి తమ్మయ్య నాయుడు , నరసాపురం: కొత్తపల్లి శైలజ , నిడదవోలు: కల్లం జ్యోతి , పెడన: మట్టా శివపావని , పిఠాపురం: బీరా విజయ్ శేఖర్ , పుత్తూరు: డి. ఏలుమలై సాలూరు: గొర్లె విజయకుమారి, సామర్లకోట: పిట్టా జానకీ రామారావు, తెనాలి: టి. వెంకటరమణారావు, తిరువూరు: పి. మాధవి టీడీపీ, బీజేపీతో ఉన్న కూటమిలో సీట్ల పంపకాల ఒప్పందం ప్రకారం, జనసేన పార్టీ మొత్తం నాలుగు మున్సిపల్ కార్పొరేషన్లు (శ్రీకాకుళం, కాకినాడ, ఏలూరు, విజయవాడ) మరియు 21 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలలో పోటీ చేయనుంది. ప్రస్తుతం ప్రకటించినవి తొలి విడత అభ్యర్థులు మాత్రమేనని, త్వరలోనే మిగిలిన స్థానాలకు కూడా పేర్లను వెల్లడిస్తామని పార్టీ వర్గాలు తెలిపాయి.

# స్థానిక ఎన్నికల హింసపై ఈసీ సీరియస్..

- నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షనేనని అధికారులకు పునేఠా వార్నింగ్!
- నిన్నటి నామినేషన్ల ఘర్షణలపై రాష్ట్ర ఎన్నికల సంఘం సీరియస్
- రాయచోటి, పుంగనూరు ఘటనలపై నివేదిక కోరిన ఎస్ఈసీ
- అల్లర్లు జరగకుండా చూడాలని అధికారులకు కఠిన ఆదేశాలు
- విధుల్లో నిర్లక్ష్యం చూపిస్తే సస్పెన్షన్, బదిలీ తప్పదని హెచ్చరిక



**అమరావతి,అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో చోటుచేసుకుంటున్న ఘర్షణలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా తీవ్రంగా స్పందించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను సస్పెండ్ చేయడమే కాకుండా, వెంటనే బదిలీ చేస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు. నేడు విజయవాడలో పోలీసు, ఎన్నికల ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా రాయచోటి, పుంగనూరులో జరిగిన అల్లర్లపై నివేదిక అందిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పునేఠా స్పష్టం చేశారు. ఈ అంశాలపై పలు రాజకీయ పార్టీల నేతలు తమను కలిసి ఫిర్యాదు చేశారని, వెంటనే సంబంధిత జిల్లా ఎస్పీలతో మాట్లాడామని తెలిపారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రంగా ఉందని, అల్లర్లు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడైనా ఘర్షణలు జరిగితే అదనపు బలగాలను మోహరించి పరిస్థితిని అదుపులోకి తేవాలని సూచించారు. అర్హత ఉన్న అభ్యర్థులందరికీ భద్రత కల్పించాలని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ముగ్గురికి మాత్రమే అనుమతి ఇవ్వాలని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల ప్రకారమే తాము ఈ మార్గదర్శకాలు జారీ చేశామని, వాటిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పునేఠా మరోసారి హెచ్చరించారు.


**SUIT SUMMONS**

IN THE COURT OF THE II ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION) VIJAYAWADA

O.S.No.117 / 2022

Between
Lingam Manga Rao --------Plaintiff
And
Ramulu Satyavathi --------Defendant

To :
Ramulu Satyavathi
W/o Kondala Rao
Resident of Flat No.C-1-16, FF-4, Vamboy Colony, Vijayawada-520015

పై నెంబర్ దావాను వాది ప్రాంసరీ నోటు బాకీ వసూలు కొరకు దావా దాఖలు చేయగా సదరు పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన మీరు ఎన్నిసార్లు "దావా సమన్లు" పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ఈ పేపరు ప్రకటన ద్వారా "దావా సమన్లు" ఇవ్వటమైనది. వాయిదా ది.29-10-2026 అయివున్నది. కావున ది.29-10-2026 ఉదయం 10.30ని။లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలయును. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము)**
వాయిదా తేదీ: 29-10-2026
ఇట్లు
**చింతా సింహాచలం**
"వాది" తరపు న్యాయవాది
విజయవాడ

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA**

O.S. No. 670 of 2024

Between :
Yenigalla Rajendra Prasad --------Plaintiff
AND
1. Chinthapalli Sambasiva Rao
2. Yadala Kumara Swamy --------Defendants

DEFENDANT No 2:
Yadala Kumara Swamy, S/o. Seshaiah, R/o. D.No. 21-10/3-56, Srinagar Colony, 2nd Line, Opp: Subbaiah Apartments, Satyanarayanapuram, Vijayawada, NTR District – 520011.

పై నెంబర్ దావా లోని మీరు ప్రతివాదిగా ఉన్నారు. శ్రీ కోర్టు సమన్లు (Notice) పంపినను తీసుకొనక కాలయాపన చేయు చున్నాందున ఈ ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తము ది. 28-10-2026 తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఈ రోజు ఉదయం 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా హాజరై ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకోవలెను. లేనిచో ఈ దావా మీకు పరోక్షముగా తీర్మానించబడును.

//శ్రీ కోర్టు వారి అనుమతితో//
వాయిదా తేదీ: 28-10-2026
ఇట్లు
**MATHI SYAM**
Advocate
D.No: 30-9-7, A.B. Homes, F.F.-2, Namburi Vaari Veedhi, DurgaAgraharam, Vijayawada-2
Cell No: 9297051666


## పిఠాపురం, గొల్లప్రోలు మున్సిపాలిటీల్లో జనసేన విజయం తథ్యం
### -కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ధీమా



**కాకినాడ,అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని పిఠాపురం, గొల్లప్రోలు మున్సిపాలిటీల్లో త్వరలో జరగనున్న ఎన్నికల్లో జనసేన పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం కాకినాడలోని తన క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, కూటమి నాయకుల మధ్య సమన్వయం, ఎన్నికల్లో విజయ సాధనకు చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, పిఠాపురం, గొల్లప్రోలు మున్సిపాలిటీల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి వార్డులో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నాయకులందరూ సమిష్టి బాధ్యతతో పనిచేసి ప్రజల మద్దతును కూడగట్టుకోవాలని స్పష్టం చేశారు.సమిష్టి కృషితో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించి, ఆ విజయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కానుకగా అందిస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం కోసం తీసుకున్న చర్యలను ప్రజలకు వివరించాలని ఎంపీ నాయకులకు సూచించారు. ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం పట్టణ జనసేన పార్టీ ఇన్‌చార్జి డా. చిక్కాల వరలక్ష్మి, డా. బుర్ర దివ్యరాజ్, ఓదూరి కిషోర్, చల్లా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో కాల్పులు.. నామినేషన్ల వేళ తీవ్ర ఉద్రిక్తత

- పులివెందులలో స్థానిక ఎన్నికల నామినేషన్ల వద్ద ఉద్రిక్తత
- వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య తోపులాట
- జనాన్ని చెదరగొట్టేందుకు గాల్లోకి పోలీసుల కాల్పులు
- ఆరు రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం
- ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని వెల్లడి




**పులివెందుల, అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** కడప జిల్లా పులివెందులలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు గాల్లోకి ఆరు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనతో పులివెందులలో ఒక్కసారిగా కలకలం రేగింది. వివరాల్లోకి వెళితే.. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల కోసం పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. అయితే, అప్పటికే అక్కడ ఉన్న టీడీపీ నేతలను ముందుగా లోపలికి అనుమతిస్తామని పోలీసులు చెప్పడంతో వివాదం మొదలైంది. పోలీసుల నిర్ణయంతో ఆగ్రహించిన వైసీపీ కార్యకర్తలు ఒక్కసారిగా ముందుకు దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో గుంపును చెదరగొట్టి, శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య నెలకొన్న తీవ్రమైన రాజకీయ పోటీయే ఈ ఉద్రిక్తతలకు కారణమని తెలుస్తోంది. ఘటన అనంతరం పులివెందులలో భారీగా పోలీసులను మోహరించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టారు.

# అమర పోలీసుల స్ఫూర్తితో.. 157 మంది రక్తదానం

- గ్రేహౌండ్స్ ప్రధాన కార్యాలయంలో రక్తదాన శిబిరం




**హైదరాబాద్,అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** పోలీసు స్మారక వారోత్సవాల సందర్భంగా గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాలకు చెందిన 157 మంది పోలీసు సిబ్బంది రక్తదానం చేశారు. హైదరాబాద్‌లోని గ్రేహౌండ్స్ ప్రధాన కార్యాలయంలో శని వారం నిర్వహించిన ఈ రక్త దాన శిబిరంలో కమాండోలు, సీనియర్ అధికారులు, ప్రొబేషనరీ డీఎస్పీలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ప్రజాసేవతో పాటు ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడటంలోనూ ముందుంటామని పోలీసులు ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. గ్రేహౌండ్స్‌లో మూడు వారాల పాటు 'జంగిల్ ఆపరేషన్స్ అండ్ సర్వైవల్ టాక్టిక్స్'లో శిక్షణ పొందుతున్న 30 మంది ప్రొబేషనరీ డీఎస్పీలు సైతం రక్తదానం చేశారు. తెలంగాణ గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాల డీజీపీ (ఆపరేషన్స్) డాక్టర్ అనిల్‌కుమార్ (ఐపీఎస్) కార్యక్రమంలో పాల్గొన్నారు. రక్తదాతలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్లు ఎం.డి. అష్ఫాక్, ఎ. వెంకటేశ్వర్లు, పి.వి. నారాయణస్వామి, స్క్వాడ్రన్ కమాండర్లు బి. శంకరయ్య, జి. రాజు, ఆక్టోపస్ అదనపు ఎస్పీ సి.హెచ్. రఘునందన్‌రావు, గ్రేహౌండ్స్ వైద్యాధికారులు డాక్టర్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ పి. మంజురెడ్డి, ఆక్టోపస్ వైద్యాధికారి డాక్టర్ పి. శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ సహకారంతో శిబిరాన్ని నిర్వహించారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టు లక్ష్మణరావుకు జర్నలిస్టుల భరోసా
### -భవిష్యత్తులోనూ అండగా ఉంటాం: ఏపీఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్





**గుడివాడ,అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** గతంలో ఆంధ్రజ్యోతి దినపత్రికలో జిల్లా స్థాయిలో పనిచేసిన జర్నలిస్టు కొమరోలు లక్ష్మణరావు ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఏపీ ఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ గుడివాడ జర్నలిస్టు మానవతా దృక్పథంతో స్పందించి, ఆయనకు ఆర్థిక సహాయం స్వయంగా అందజేశారు. లక్ష్మణరావును పరామర్శించిన వీర్ల శ్రీరామ్,జర్నలిస్ట్ మిత్రులు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తమ వంతుగా అందించిన ఆర్థిక సహాయం కొంతవరకైనా ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి సహాయం అవసరమైనా తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎపి ఎంపిఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ భరోసా ఇచ్చారు. అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఆర్థిక సహాయంతో పాటు ఆత్మీయ పలకరింపు, మానసిక ధైర్యం ఎంతో అవసరమని పేర్కొంటూ ఆయనకు భరోసా కల్పించారు. జర్నలిస్టుల మధ్య పరస్పర సహకారం, ఐక్యత, మానవతా విలువలను చాటిచెప్పే ఈ కార్యక్రమం అభినందనీయం. జర్నలిస్టులు వీర్ల శ్రీరామ్ యాదవ్,నవ జనత జి.శ్యాంబాబు,డి.వి. కృష్ణారావు, అంతిమ తీర్పు ఎడిటర్ వల్లూరు ప్రసాద్, పి ఆర్ ఓ వెంకటేశ్వరరావు, బందారు రాధాకృష్ణ లగ్గిశెట్టి వెంకట ప్రసాద్,ఉల్లి సాంబశివరావు లు ఆర్థిక సహకారం అందించారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్**




**మహబూబాబాద్ జిల్లా (కురవి) అక్టోబర్ 17 (వార్తాప్రభ):** ప్రజలకు అనువైన సమయంలో వైద్యాధికారులు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్ ఆదేశించారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వ్యాధిగ్రస్తులకు అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. హాజరు పట్టికను, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను, లక్ష్యాల సాధన పురోగతిని పరిశీలించారు. జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా సాధించాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని సిబ్బందిని ఆదేశించారు. గర్భిణీ స్త్రీల నమోదు, తల్లి-శిశు ఆరోగ్య సంరక్షణ, చిన్నపిల్లల సంపూర్ణ టీకాల కార్యక్రమం, సీజనల్ వ్యాధుల నియంత్రణ వంటి ఆరోగ్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, అన్ని ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ సూచించారు.

# సూరారంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

**ఒకే రంగు చీరల్లో సందడి చేసిన మహిళలు**





**సూరారం, అక్టోబర్ 17, (వార్తాప్రభ) :** :తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు రూపమైన బతుకమ్మ పండుగ వేడుకలు సూరారం కాలనీ జై శ్రీరామ్ నగర్ పరిధిలోని లూయిస్ బ్రెయిలీ వీధిలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. కాలనీకి చెందిన మహిళలంతా ఒకే రంగు చీరలను ధరించి, ఐక్యతను చాటుతూ వేడుకల్లో పాలుపంచుకోవడం అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. రంగురంగుల ప్రకృతి పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను వీధి మధ్యలో ప్రతిష్టించి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బతుకమ్మల చుట్టూ తిరుగుతూ లయబద్ధమైన చప్పట్లు, సాంప్రదాయ గీతాలు, కోలాటాలతో అలరించారు. మహిళలు, చిన్నారుల ఆటపాటలతో వీధంతా పండుగ కళతో వెల్లివిరిసింది. అందరి మధ్య సద్భావన, ఆత్మీయత వెల్లివిరిసేలా ఉమ్మడిగా ఒకే రీతి వస్త్రధారణతో వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా మహిళలు పేర్కొన్నారు. వేడుకల ముగింపులో గౌరమ్మకు భక్తితో వాయనాలు సమర్పించి, స్థానిక జలాశయంలో బతుకమ్మలను శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశారు. అనంతరం ఒకరికొకరు సద్దుల ప్రసాదాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రేఖా జ్యోతి, శిరీష, మంజుల, స్వప్న, లత, కల్పన, శ్రవంతి, సంధ్య, ఉదయ, కళ్యాణి, మధు, నవ్యలతో పాటు పలువురు మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సందర్శకులతో కలిసి బతకమ్మలను పేర్చిన శిల్పారామం మహిళా సిబ్బంది





**శేరిలింగంపల్లి,అక్టోబరు 17 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామంలో బతుకమ్మ పండుగ సందర్భంగా శనివారం మహిళా సిబ్బంది బతుకమ్మలను పేర్చి సందర్శకులతో కలిసి బతుకమ్మ ఆడారు. విశాఖపట్నానికి చెందిన దీపిక బృందం కర్ణాటక గాత్ర కచేరి నిర్వహించింది. గణపతి తాళం, అఖిల లోక పావని, శ్రీలలిత,నవదుర్గ, తీరు తీరు జవరాల తదితర కీర్తనలను ఆలపించి అలరించింది. వర్ణ డాన్స్ అకాడమీ నాట్య గురువులు స్మిత మాధవ్, భార్గవి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఇచ్చింది. అమృత, ఇషా, యశస్విని, గీత హన్సిక, గీన కమాలిక, సహన, రిషిక మాంటెక్, జతిస్వరం, శారదే, క్షీరాభి కన్యక, అష్టలక్ష్మి తదితర నృత్యాంశాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. గిరిజన మేళాలో ఆదివాసీలు తయారు చేసిన ఉత్పత్తులు సందర్శకులను ఆకర్షిస్తున్నాయి.

# జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేతకు సహకరించండి

- జేఏసి నేతల ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి సమర్పించిన వినతిపత్రంలో విజ్ఞప్తి.
- లక్షలాది మంది ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన డంపింగ్ యార్డును శాశ్వతంగా ఎత్తివేయాలంటే మెజారిటీ ప్రజల ప్రత్యక్ష బాగస్వామ్యం ఉండాలని జేఏసి నేతలకు సూచించిన ఎమ్మెల్యే.





**జవహర్ నగర్, అక్టోబర్ 17(వార్తా ప్రభ):**జవహర్ నగర్ డంపింగ్ యార్డు గత 25 ఏండ్లుగా గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని ఒకకోటి యాభై లక్షల మంది విసర్జించే రోజుకు పదిటన్నుల వ్యర్థాలను స్వీకరిస్తున్న రాంకీ డంపింగ్ యార్డు దాని కాలపరిమితి ముగిసిపోయినప్పటీకి, అక్రమంగా చెత్తను తరలించి, పరిసర ప్రాంత కాలనీలు, గ్రామాల ప్రజలకు తీవ్రమైన పర్యావరణ, ఆరోగ్య సంక్షోభాన్ని కలిగిస్తోందని జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటిలోని బాగస్వామ్య సంస్థలకు చెందిన నేతలు శనివారం రోజు మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి 2026, అక్టోబర్-17న బోయినపల్లి, పార్టీ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. భూగర్భ జలాలు కలుషితమవడం, గాలి కాలుష్యం, దుర్వాసన, మీథేన్ వాయువు అధికంగా విడుదల కావడం వల్ల వేలాది మంది ప్రజలు శ్వాసకోశ, చర్మ, క్యాన్సర్ తదితర ఇతర తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని గుర్తుచేశారు. అనేక మంది అర్ధాంతరంగానే అకాల మరణాలకు గురౌతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితిపై గతంలో అనేక పలు శాస్త్రీయ అధ్యయనాలు, నిపుణుల కమిటీలు మరియు సంబంధిత సంస్థల నివేదికలు కూడా ధృవీకరించాయనే విషయాన్ని కూడ గుర్తుచేశారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజాపతినిధిగా ప్రభుత్వంతో, సంబంధిత అధికారులతో చర్చించి, డంపింగ్ యార్డు ప్రభావిత సుమారు 30 లక్షలమంది ప్రజల జీవించే హక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డును వెంటనే ఎత్తివేసి, శాశ్వతంగా మూసివేతకు, శాస్త్రీయ పద్ధతిలో పర్యావరణ పునరుద్ధరణ చేపట్టేలా వత్తిడి తేవాలని కోరారు. భూగర్భ జలాలు, గాలి కాలుష్య నియంత్రణకు ప్రత్యేక కాలుష్య నియంత్రణ ప్రణాళిక అమలు చేసి, బాధిత ప్రాంతాల ప్రజలకు ప్రత్యేక వైద్య శిబిరాలతో ఉచిత ఆరోగ్య పరీక్షలు, అవసరమైన వైద్య సేవలను, పరిశుభ్రమైన మంచినీటిని ఉచితంగా అందించేలా చూడాలని అన్నారు. ప్రజల ఆరోగ్యం, జీవించే హక్కును కాపాడే అత్యంత ప్రాధాన్యత కలిగిన సమస్యగా పరిగణించి, ప్రభుత్వం వెంటనే స్పందించి, తక్షణ చర్యలు తీసుకునేలా మీ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కోరిన వారిలో జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి(జేఏసి) చైర్మెన్, ఐ.ఎఫ్.టి.యు. షేక్ షావలి, కన్వీనర్, సిపిఐ ఉమామహేష్, కమిటీ గౌరవ సలహాదారులు, మాజి ఉపసర్పంచ్ రావల్ కోల్ నర్సింహ్మా గౌడ్, కోశాధికారి, ఐ.ఎఫ్.టి.యు. పి శివబాబు, కో కన్వీనర్స్ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ గద్దం సదానందం, మాజీ కార్పొరేటర్ శాంతినగర్ ఎ.సుబ్రహ్మణ్యం, పికెఎం రాజానర్సింహ్మా, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మహ్మద్ పాషామియా, యాప్రాల్ కాంగ్రెస్ చిందం శ్రీనివాస్, శోభ, బి.ఎన్.ఆర్.కె.ఎస్. సూర వెంకటయ్య, పిడిఎం చంద్రమౌళి, టి.ఆర్.వి.ఎస్. మోనార్ దుర్గాప్రసాద్, పిఓడబ్ల్యూ(విముక్తి) గడిపే సునీత, సిఎంఎస్ జయ, పిఓడబ్ల్యూ జయసుధ, ఏ.ఆర్.కె.ఎస్.ఎస్. కుమార్, ఆర్టిఫిషియల్ ఇంగ్లీష్ శ్రావణ్ కుమార్, ముస్లిం వెల్ఫేర్ టి.కాలేషా తదితరులు ఉన్నారు. డంపింగ్ యార్డు ప్రభావిత ప్రాంతాలకు చెందిన మెజారిటీ ప్రజలు రోడ్లమీదకు వస్తేనే డంపింగ్ యార్డు ఎత్తివేతకు మార్గం సుగుమం అవుతుందని, ఆర్జీలు, వినతిపత్రాల ద్వారా డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం కాదని జేఏసి నేతలకు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రజలు ముందుకు వచ్చినప్పుడు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రకటించారు.

# కలం కార్మికులు షోయబ్ ఉల్లాఖాన్ ఆశయ సాధనకు కృషి చేయాలి.

- సీనియర్ వర్కింగ్ జర్నలిస్ట్ కొమ్మనబోయిన యాకయ్య.
- అక్షర నిప్పు కనిక కలం యోధుడు షోయబుల్లాఖాన్ 16వ జయంతి




**తొర్రూరు అక్టోబర్ 17 (వార్తాప్రభ):** నేటితరం జర్నలిస్టులు సమస్యలను మర్చిపోయి సంపాదనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని అలా కాకుండా నేటితరం కలం కార్మికులు అసమాన కలం యోధుడు తన జీవితాన్ని సైతం ప్రజా సంక్షేమం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం దారపోసిన మహనీయుడు తొలి తరం జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ ఆశయాల బాటలో పయనించాలని... వారి ఆశయ సాధనకు నేటితరం జర్నలిస్టులు కృషి చేయాలని సీనియర్ వర్కింగ్ జర్నలిస్ట్ కొమ్మనబోయిన యాకయ్య ఆకాంక్షించారు. శనివారం డివిజన్ కేంద్రంలో షోయబుల్లాఖాన్ 16వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్లేడు గ్రామంలో హబీబుల్లాఖాన్ లాయహున్నీసా బేగం లకు షోయబుల్లాఖాన్ వీరికి ఏకైక సంతానంగా జన్మించారనీ... సమ సమాజం కోసం అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపనతో బలంగా ఉన్న షోయబుల్లాఖాన్ జాతీయ ఉద్యమ స్పూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకొని మొదట సోయప్ తేజ్ ఉర్దూ పత్రికలో ఉపసంపాదకుడిగా చేరి నిజాం నిరంకుశ ప్రభుత్వం అతను తాబేదారులైన రజాకారుల దౌర్జన్యాలు అరాచకాలను తీవ్రస్థాయిలో విమర్శిస్తూ వార్తలనే ఆస్త్రాలుగా స్పందించిన మహనీయుడు షోయబుల్లాఖాన్ అని అన్నారు. నిజాం ప్రభుత్వంలో ఇమ్రోజ్ పత్రిక ద్వారా నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా కథనాలు రాసినందుకు నిజాం వ్యతిరేక ప్రజా పోరాటాలను బలపరిచినందుకు మత దృహంకారులు 1948 ఆగస్టు 22న రజాకార్లు పత్రిక కార్యాలయం నుంచి తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో అతి క్రూరంగా కాల్చి చంపారనీ... ఏ చేతులతోనైతే నిజాం ప్రభుత్వంపై కథనాలు రాశాడో ఆ చేయి అంటే షోయబుల్లాఖాన్ కుడిచేయిని నరికి వేయగా 1948 ఆగస్టు 22 న ఉదయం తెల్లవారుజామున ఆయన తుది శ్వాస విడిచారని అన్నారు. అలాంటి మహనీయుడు ఎంచుకున్న జర్నలిజశీ వృత్తిని ఎవ్వరూ అపహాస్యం చేయకుండా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తూ మహనీయుడు షోయబుల్లాఖాన్ ఆశయాల బాటలో పయనించాలని ఆయన ఆకాంక్షించారు.

# ఘనంగా 'అట్ల బతుకమ్మ' వేడుకలు

**పద్మానగర్‌లో వెల్లివిరిసిన సంస్కృతీ సంప్రదాయాలు**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17, (వార్తాప్రభ) :** :తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, విశిష్ట సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు కుత్బుల్లాపూర్‌లో అంబరాన్నంటాయి. నియోజకవర్గ పరిధిలోని పద్మానగర్ ఫేజ్-2 (రోడ్ నం. 20, 5) లోని 'భాగ్యలక్ష్మి నిలయం' ప్రాంగణంలో "అట్ల బతుకమ్మ" వేడుకలను స్థానిక మహిళలు, యువత కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. రంగురంగుల ప్రకృతి పూలతో శోభాయమానంగా తీర్చిదిద్దిన బతుకమ్మల చుట్టూ మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తుల్లో చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, లయబద్ధంగా కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. చప్పట్ల తాళాలు, పల్లె పదాల మేళవింపుతో ఆ ప్రాంతమంతా పండుగ శోభను సంతరించుకుంది. అనంతరం గౌరమ్మకు నైవేద్యాలు సమర్పించి, మంగళహారతులతో బతుకమ్మలను ఘనంగా నిమజ్జనానికి సాగనంపారు. తరతరాల ఆచార వ్యవహారాలను, తెలుగుదనపు సంస్కృతిని భావితరాలకు అందించేందుకు ఇలాంటి పండుగలను సామూహికంగా జరుపుకోవడం ఎంతో ముఖ్యం అని నిర్వాహకురాలు భాగ్యలక్ష్మి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సంబురాల్లో స్థానికులు భాగ్యలక్ష్మి, భులక్ష్మణ్, అనిల్ కుమార్, ఆదిత్య, తేజస్విని, తన్వి, రాము, సిద్ధు, గిరి, చందు, గణేష్, రేహన్, సిరి, జాను, గౌతమి, సరిత, తేజ, ఝాన్సి, సంజన, మెహెక్, అంబిక, సంయుక్త, తేజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దుర్గాదేవి అలంకరణలో వైభవంగా పూజలు

**వెన్నెలగడ్డ, హెచ్ఎంటీ కాలనీల్లో ఘనంగా అన్నదానం**







**పెట్ బషీరాబాద్, అక్టోబర్ 17, (వార్తాప్రభ) :** శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆదివారం పలు ఆలయాలు, పూజా మండపాలలో అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

**వెన్నెలగడ్డ పోచమ్మ-ఎల్లమ్మ ఆలయంలో ఘనంగా వేడుకలు**వెన్నెలగడ్డలోని పోచమ్మ-ఎల్లమ్మ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు బచ్చ జ్ఞానేశ్వర్, నరసింహా, బాలమల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భారీ ఎత్తున అన్నదానం చేపట్టారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పెట్ బషీరాబాద్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై మహేశ్వర్ రెడ్డి హాజరై అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. వీరితో పాటు బీఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, అరుణారెడ్డి, అయోధ్యనగర్ ప్రెసిడెంట్ జియల్ (బాబీ), కాలనీ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాలుపంచుకున్నారు.

**హెచ్ఎంటీ రాఘవేంద్ర కాలనీలో పూజా విశేషాలు** హెచ్ఎంటీ రాఘవేంద్ర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గామాత పూజలు అత్యంత వైభవంగా సాగాయి. అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ, ప్రతినిధులు సతీష్, శ్రీనివాస్, ఉమాపతి తదితరుల పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, హారతులు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నవితరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఫ్రెండ్స్ అసోసియేషన్ లో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఓటర్ ఎన్ రోల్ మెంట్ డ్రైవ్



**మల్కాజిగిరి అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఓటర్ ఎన్ రోల్ మెంట్ సందర్భంగా బిజెపి అధ్యక్షులు ఈసం రాకేష్ ఆధ్వర్యంలో శనివారం గౌతమ్ నగర్ డివిజన్ లో ఉన్న మల్లికార్జున నగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ లో ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కటికల సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బండారి రవి, గోపి, రాజేష్ హాజరయ్యారు.

## కబరస్తాన్‌లోకి కాలువ నీళ్లు.. ముస్లింల ఆగ్రహం!

**అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు.. సమస్యకు తక్షణ పరిష్కారం కల్పించాలని డిమాండ్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం నగరపాలక సంస్థ పరిధిలోని సుజాతనగర్ ఉన్నత పాఠశాల వెనుక ఉన్న ముస్లింల కబరస్తాన్‌లోకి కాలువ నీళు చేరడంతో స్థానిక ముస్లింలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమాధుల ప్రాంగణంలోకి కాలువ నీళ్లు రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కబరస్తాన్‌లోకి కాలువ నీళ్లు చేరకుండా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల మనోభావాలకు సంబంధించిన ఈ సమస్యపై అధికారులు నిర్లక్ష్యం వీడి, కబరస్తాన్‌లోకి కాలువ నీళ్లు చేరకుండా తగిన చర్యలు చేపట్టాలని ముస్లింలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో ముగిసిన దేవీ శరన్నవరాత్రులు.

**అలరించిన 'జై భవాని యూత్' అన్నదానం**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ పద్మానగర్ ఫేజ్-2, రోడ్ నంబర్ 21లో 'జై భవాని యూత్ అసోసియేషన్' ఆధ్వర్యంలో నిర్వహించిన దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో ముగిశాయి. నవరాత్రుల సందర్భంగా యూత్ సభ్యులు అమ్మవారికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. భక్తుల సందర్శనార్థం ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులకు భారీ అన్నసంతర్పణ ఉత్సవాల ముగింపు సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా యూత్ సభ్యులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. అందరూ సమష్టిగా శ్రమించి వడ్డన కార్యక్రమాలను సజావుగా పూర్తి చేసి, అన్నదానాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకల నిర్వహణలో అసోసియేషన్ సభ్యులు భాగ్యలక్ష్మి, భులక్ష్మణ్, అనిల్ కుమార్, ఆదిత్య, రాము, సిద్ధు, గిరి, చందు, గణేష్, రేహన్, సిరి, జాను, గౌతమి, సరిత, తేజ, ఝాన్సి, సాయి, తేజస్విని, తన్వి తదితరులు చురుగ్గా పాల్గొని ఉత్సవాల విజయవంతానికి విశేష సేవలందించారు. స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సచివాలయ నగర్ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి.



**ఎల్బీనగర్/వార్తాప్రభ(అక్టోబర్ 17):**బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ సచివాలయ నగర్ శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొని స్వామి వార్లను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, భాస్కర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## నిరసనలతో ఢిల్లీ బ్రాండ్ కు గ్లోబల్ డ్యామేజ్

'సర్'కు బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని కోరుతూ సీజేపీ (కాక్రోచ్ జనతా పార్టీ).. కాంగ్రెస్ మొదలుపెట్టిన నిరసనలు.. ఆందోళనలు అనూహ్య రీతిలో కొనసాగుతున్నాయి. విపక్షాలకు చెందిన విద్యార్థి విభాగాలు.. యూత్ విభాగాలతో పాటు పలు వామపక్ష భావజాలంతో నిండిన విద్యార్థి సంఘాలు చేస్తున్న నిరసనలకు సంబంధించిన ఊహించని పరిణామం ఒకటి శుక్రవారం చోటు చేసుకుంది. లెహ్రా దో తిరంగా ర్యాలీకి సీజేపీ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో భారీ ఎత్తున నిరసనకారులు కన్నాట్ ప్లేస్ కు ర్యాలీగా బయలుదేరారు. ఈ క్రమంలో సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేను.. అఖిల భారత విద్యార్థి సంఘం అధ్యక్షురాలు నేహా బోరాను పోలీసులు అదుపులోకి తీసుకోవటం ఒక ఎత్తు అయితే.. కన్నాట్ ప్లేస్ తో పాటు దాని పరిసరాల్లో 2వేల మంది నిరసనకారులు చేరారు. ఈ క్రమంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. కన్నాట్ ప్లేస కు చేరుకున్న నిరసనకారులకు వ్యతిరేకంగా అక్కడకు చేరుకున్న స్థానిక వ్యాపారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. పోలీసులు ఇరు వర్గాలను అక్కడి నుంచి పంపేయటంతో వాతావరణం చల్లబడింది. ఈ సందర్భంగా ఢిల్లీలో అశాంతిని ప్రేరేపిస్తున్నామన్న ఆరోపణల్ని అభిజీత్ దీప్కే ఖండించినా.. వ్యాపార వర్గాలు మాత్రం ఇదే అభిప్రాయంతో ఉన్నాయి. ప్రజల రాకపోకలపై ఆంక్షలు విధించటంతోనే వ్యాపార కార్యకలాపాలకు నష్టం కలుగుతుందని చెబుతున్నా.. ముందస్తు భద్రతా చర్యలు చేపట్టకపోతే.. జరగరానిది జరిగితే.. అది కూడా ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతుందన్నది మర్చిపోకూడదు. ఇంతకూ గడిచిన ఐదారు రోజులుగా సాగుతున్న నిరసనలు.. ఆందోళనలతో ఢిల్లీలో వ్యాపారాలు దెబ్బ తిన్నాయా? వ్యాపార వర్గాలు చెబుతున్నట్లుగా ఈ నష్టం దాదాపు రూ.2వేల కోట్ల వరకు ఉంటుందా? అన్నదిప్పుడు చర్చగా మారింది. ఈ వాదనలలో నిజమెంత? అన్న విషయంలోకి వెళితే.. ఆసక్తికర అంశాలు కనిపిస్తాయి. నిజానికి ఆందోళనలకు కేంద్ర బిందువుగా కన్నాట్ ప్లేస్.. దాని చుట్టుపక్కల ఉన్న జంతర్ మంతర్.. సెంట్రల్ పార్క్.. పార్లమెంట్ స్ట్రీట్ లాంటి ప్రాంతాలే అయినప్పటికి.. పోలీసుల ఆంక్షల కారణంగా ఖాన్ మార్కెట్, సాదర్ బజార్ లాంటివి కూడా ప్రభావితమయ్యాయి. దీంతో.. పెద్ద ఎత్తున వ్యాపార కార్యకలాపాలకు ఆటంకం వాటిల్లింది. నిరసనకారుల్లో దూకుడుగా ఉండే విద్యార్థి సంఘాలు ఉండటంతో వారి నిరసనల్ని తాము వ్యతిరేకిస్తే తమ షాపుల మీద దాడులు జరుగుతాయేమోనని చాలామంది వ్యాపారులు భయపడ్డారు. అందుకే శాంతి భద్రతల సమస్య రాకుండా ఉండేందుకు షాపులను మూసేశారు. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ చెప్పే మాటలకు జరుగుతున్న దానికి సంబంధమే లేదు. ఎందుకంటే.. శాంతియుతంగా తాము నిరసనలు చేపడుతున్నట్లు చెప్పినా.. కన్నాట్ ప్లేజ్ లో నిరసనకారులు మెరుపుదాడుల తరహాలో సెంట్రల్ పార్క్.. పాలికా బజార్ గేట్ల వద్దకు దూసుకువచ్చిన పరిస్థితి. దీంతో సహనం కోల్పోయిన స్థానిక వ్యాపారులు రంగంలోకి దిగి నిరసనకారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇండియాటుడేతో పాటు ఇతర ప్రముఖ మీడియా సంస్థల రిపోర్టుల ప్రకారం తాజా నిరసనల కారణంగా ఢిల్లీ వ్యాపార రంగానికి రూ.2వేల కోట్ల భారీ నష్టం వాటిల్లినట్లుగా పేర్కొనటం గమనార్హం. కన్నాట్ ప్లేస్ లో సాధారణంగా రోజుకు మూడు నుంచి ఐదు లక్షల వినియోగదారులు రద్దీకి భిన్నంగా యాభై వేలకు పడిపోయినట్లుగా చెబుతున్నారు. నిరసనకారులు, పోలీసుల మధ్య ఘర్షణలు చోటు చేసుకుంటాయన్న భయంతో పండుగ షాపింగ్ కోసం వచ్చే వారు సైతం మార్కెట్లకు రావటం మానేశారు. భారీ బారికేడ్లు.. ట్రాఫిక్ ఆంక్షలతో పాటు.. మెట్రో స్టేషన్ల మూసివేత కాణంగా వ్యాపార కార్యకలాపాలు 30 శాతానికి పరిమితమైనట్లుగా చెబుతున్నారు. పలు హోల్ సేల్ వ్యాపారులు తమ వ్యాపారానికి సంబంధించి 95 శాతం వరకు నష్టాన్ని చవిచూసినట్లుగా చెబుతున్నారు. న్యూఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్.. ఖాన్ మార్కెట ట్రేడర్స్ అసోసియేషన్ కోర్టుకు సమర్పించిన వివరాల ప్రకారం తాజా ఆందోళన కారణంగా ఢిల్లీ పరిధిలో రోజుకు రూ.200- రూ.300 కోట్ల వరకు వ్యాపార లావాదేవీలు నిలిచిపోతున్నట్లుగా పేర్కొన్నారు. సెంట్రల్ ఢిల్లీ మార్కెట్లలో కమర్షియల్ అద్దెలు చాలా ఎక్కువ. ఆదాయం పూర్తిగా తగ్గి.. వ్యాపారుల ఖర్చులు మాత్రం అలానే ఉండటంతో వారు నిరసనల విషయంలో ఆగ్రహంతో ఉన్నారు. ఈ ఆందోళనలు పెద్ద షోరూంలతో పాటు.. దినసరి కూలీల మీద తీవ్రంగా పడటంతో వారు సైతం కోపంతో ఉన్నారు. ఢిల్లీ కిరాణా కమిటీ, డ్రగ్ ట్రేడర్స్ అసోసియేషన్ లాంటి పలు సంస్థలు నిరసనలపై ఢిల్లీ హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. వీరి పిటిషన్లను పరిశీలించిన న్యాయస్థానాలు నిరసనల కారణంగా వ్యాపార వర్గాలు చట్టవిరుద్ధంగా నష్టపోతే రాజ్యాంగపరమైన పరిహార నిబంధనల కింద ఆ నష్టాన్ని నిరసనలు చేపట్టే నిర్వాహకుల నుంచే రికవరీ చేసేలా ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. నిరసనలు తెలిపే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల 19 కల్పించినా.. అది ఇతరుల జీవనోపాధిని దెబ్బ తీయకూడదని సుప్రీం వెల్లడించింది.

## మేయర్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల పరిశీలకురాలు నాగలక్ష్మి ఐఏఎస్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థలో రెండవ సాధారణ పురపాలక ఎన్నికలు--2026 నిర్వహణలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల పరిశీలకురాలు నాగలక్ష్మి ఐఏఎస్ శనివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ పరిశీలనలో మేయర్ ఎన్నికలకు సంబంధించి కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ, అభ్యర్థులకు కల్పించిన సదుపాయాలు, ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను ఆమె సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకురాలు, అభ్యర్థులకు నామినేషన్ దాఖలుకు అవసరమైన ఫారాలను అందుబాటులో ఉంచిన విధానం, నామినేషన్ల స్వీకరణకు సంబంధించిన ఏర్పాట్లు, ప్రక్రియ నిర్వహణలో అనుసరిస్తున్న విధివిధానాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని నామినేషన్లు దాఖలయ్యాయి, నామినేషన్ల స్వీకరణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లు ఏమిటి, అభ్యర్థులకు అవసరమైన సమాచారం, ఫారాలు ఏ విధంగా అందజేస్తున్నారు వంటి అంశాలపై వివరాలు సేకరించారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన రికార్డులు, కార్యాలయంలో అందుబాటులో ఉన్న ఏర్పాట్లను కూడా పరిశీలించి ఎన్నికల ప్రక్రియ నిర్వహణ తీరును సమీక్షించారు. రెండవ సాధారణ పురపాలక ఎన్నికల నేపథ్యంలో మేయర్ ఎన్నికకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తున్న తీరును జిల్లా ఎన్నికల పరిశీలకురాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలిస్తూ, నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితిపై అధికారుల నుంచి సమగ్ర సమాచారం పొందారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మొత్తం 86 డివిజన్లలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కొనసాగుతున్న పరిస్థితులపై చర్చించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, ఎన్నికల నోడల్ అధికారి ఏ. రవీంద్రరావు, సంబంధిత ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలలో వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక బ్యాటరీ వాహనాలు ఏర్పాటు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి దేవస్థానంలో వృద్ధులకు దివ్యాంగులకు ప్రత్యేకమైన సదుపాయాలు కల్పిస్తున్నారు. వృద్ధులు కోసం దివ్యాంగుల కోసం ప్రత్యేక బ్యాటరీ వాహనాలు ఏర్పాటు చేసి వారికోసం సదుపాయాలు దేవస్థాన అధికారులు ఏర్పాటు చేశారు. వృద్ధులు దివ్యాంగులు కు సదుపాయాలు కల్పిస్తున్న తీరుపై ఆలయ ఈవో శీనా నాయక్ ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేస్తూ వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని ఆదేశిస్తున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆదేశాల మేరకు వృద్ధుల కోసం దివ్యాంగుల కోసం ప్రత్యేకమైన బ్యాటరీ వాహనాల ద్వారా సిబ్బంది తమ సేవలను అందిస్తున్నారు. అమ్మవారి ఆలయానికి వచ్చిన సందర్భంలో దసరా ఉత్సవాలలో తమ కోసం ప్రత్యేకంగా బ్యాటరీ వాహనాలు ఏర్పాటు చేయడంపై వృద్ధులు దివ్యాంగులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఆలయ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు

## 45 డివిజన్ టిడిపి అభ్యర్థినిగా పేరాబత్తుల రాజేశ్వరి నామినేషన్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17: (వార్త ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల సందర్భంగా స్థానిక 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థినిగా పేరాబత్తుల రాజేశ్వరి శనివారం తన నామినేషన్ దాఖలు చేశారు. చిట్టినగర్ లోని తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పేరాబత్తుల రమణ కార్యాలయం నుంచి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలతో బయలుదేరి చిట్టి నగర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి గుడిలో పేరాబత్తుల రమణ-రాజేశ్వరి దంపతులు శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా పేరా బత్తుల రమణ మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ,విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, తమ ఆరాధ్య నాయకులు నాగుల్ మీరా, పశ్చిమ టిడిపి కన్వీనర్ బుద్ధ వెంకన్న తదితరుల ఆశీస్సులతో మంచి రోజు కావున ఈ రోజు తన సతీమణి రాజేశ్వరి నామినేషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. డివిజన్ ప్రజలందరితో తమకున్న సత్సంబంధాలు రీత్యా ఈ డివిజన్ గెలిచి తెలుగుదేశం పార్టీకి కానుకగా అందిస్తామన్నారు. అనంతరం పెద్ద సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు వెంటరాగా45వ డివిజన్లోని పలు వీధులలోని ప్రజలను పలకరించుకుంటూ వెళ్లి రాజేశ్వరి తన నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. అలాగే తెలుగుదేశం మరో అభ్యర్థినిగా రాయన వాణి కూడా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పేరా బత్తుల రమణతో పాటుగా తెలుగుదేశం సీనియర్ నాయకులు గణపా రాము, స్థానిక నాయకులు పఠాన్ రషీద్, ఎస్.కె. నాగూర్, అడ్డూరి శంకర్, పిళ్ళా వెంకన్న, మల్లిరెడ్డి రామకృష్ణ ,రాయన రాజా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళ రాత్రి దేవీ రూపంలో దర్శనమిచ్చిన శ్రీ దేవీ కరుమారి అమ్మన్ వారు





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** దసరా మహోత్సవాల్లో భాగంగా సందర్భంగా ఏడో రోజు శనివారం శ్రీ దేవి కరుమారి అమ్మ వారు శ్రీ కాళ రాత్రి దేవి రూపం లో దర్శనం ఇచ్చారు. శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో అమ్మవారి సన్నిధిలో హోమాలు నిర్వహించారు. శ్రీ దసరా శరన్నవరాత్రి మహోత్సవం-2026 లో భాగంగా మిల్క్ ప్యాక్టరీ సమేపంలో సీ వీ ఆర్ పై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో దసరా వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఏడో రోజు శ్రీ దేవి కరుమారి అమ్మ వారుశ్రీ కాళ రాత్రి దేవి రూపం లో దర్శనం ఇచ్చారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక హోమం నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో వేలాది మంది భక్తులు ప్రత్యేక పూజలతో పాటుగా సామూహిక కుంకుమార్చన చేశారు. అలాగే భక్తులు అమ్మవారికీ భక్తి శ్రద్దలతో సారె సమర్పించారు. పీఠదిపతి శ్రీశ్రీశ్రీ కరుణానందనాథ స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకల్లో వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. అమ్మవారి సన్నిధి లోని కళా వేదికపై చిన్నారులతో నిర్వహించిన సంప్రదాయ నృత్యం భక్తులను ఆకట్టుకొన్నాయి. భక్తులను ఆకట్టుకొన్నాయి. శనివారం రాత్రి జరిగిన అమ్మవారి ఉత్సవ మూర్తి ఊరేగింపు లో వందలాది మహిళా భక్తులు పాల్గొన్నారు.

## 52 వ డివిజన్ వైసిపి అభ్యర్థినిగా బంక విజయ నామినేషన్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17: (వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో 52వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా సీనియర్ నాయకురాలు బంక విజయ శనివారం తన నామినేషన్ దాఖలు చేశారు. డివిజన్లోని తన స్వగృహం నుంచి పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు వెంట రాగా డివిజన్లో పలు వీధుల్లో పర్యటిస్తూ వెళ్లి రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బంక విజయ మాట్లాడుతూ డివిజన్ ప్రజలలో వైసిపికి మంచి ఆదరణ ఉందని, ఈ డివిజన్ ను గెలిచి వైసిపి నాయకత్వానికి కానుకగా అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బంక చాముండేశ్వరి, బంక శివ తదితరులు పాల్గొన్నారు.

## భారీ ఊరేగింపు తో 51వ డివిజన్ వైసీపీ అభ్యర్థి షేక్ సలీం నామినేషన్





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17: (వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో 51వ డివిజన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షేక్ సలీం భారీ ఊరేగింపు తో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో నామినేషన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. 51 డివిజన్ కట్ట వారి వీధి వద్ద సర్వమత ప్రార్థనలు నిర్వహించిన అనంతరం షేక్ సలీం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ర్యాలీగా బయలుదేరారు. సర్వమత ప్రార్థనలతో కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రజల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలా ఆశీస్సులు తీసుకుంటూ ముందుకు సాగారు. అక్కడి నుంచి వించిపేట ఖాదర్ సెంటర్పంజా సెంట్రల్ మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు. అనంతరం 177 సచివాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రానికి చేరుకున్న షేక్ సలీం ఎన్నికల అధికారులకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మైనారిటీ బాజీ బాబా. పశ్చిమ మహిళా అధ్యక్షురాలు దుర్గాభవాని ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి షేక్ అహ్మద్ మైనార్టీ కార్యదర్శి నజీర్ ఉపాధ్యక్షుడు ఈ న్యూస్ సల్మా సుల్తానా మన్సూర్ షేక్ సయ్యద్ షేక్ సుభాని రమేష్ రాజు అన్సారీ బేగ్ ఏనుగుల సునీల్ అబ్దుల్ గని నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 51వ డివిజన్లో పార్టీ శ్రేణుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం సందడిగా సాగింది. ర్యాలీ పొడవునా నాయకులు, కార్యకర్తలు అభ్యర్థికి మద్దతుగా పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతీయ మానవహక్కుల జాతీయ ఉపాధ్యక్షునిగా డాక్టర్ వేము వందనం నియామకం







**హైదరాబాద్ అక్టోబర్ 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** జాతీయ మానవహక్కుల యాంటీ కరప్షన్ ఉ యాంటీ క్రైం బ్యూరియో ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షునిగా హైదరాబాద్ భవాని కాలని, రాజేంద్రనగర్ సర్కిల్ కి చెందిన రచయిత ,నటుడు,దర్శకులు, సమాజ సేవకుడు డా వేము వందనం నియామక పత్రాన్ని , గుర్తింపు కార్డును జాతీయ మానవహక్కుల జాతీయ అధ్యక్షుని నుండి అందుకున్నారు. ఒక సంవత్సరం పాటు ఈ పదవిలో వందనం కొనసాగుతారు. రాజ్యాంగ నిబంధనలు అనుసరిస్తూ నేర మరియు అవినీతిని నిరోధించి మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని, జాతీయ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ(విద్యా విభాగం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా చేస్తున్న అనుభవం, రచయితగా, రంగస్థల సీనియర్ కళాకారునిగా అనుభవం ఈ నూతన పదవి సక్సెస్ కి సహాయపడుతుందని తెలియజేస్తూ, ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ కృషి చేస్తానని, అంబేద్కర్ బాటలో పయనిస్తూ సంఘ సేవచేసే చక్కని అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులు, బ్యూరియో సభ్యులకు వేము వందనం కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంద్రకీలాద్రిపై భక్తజన సందోహం

### భవానీల రాకతో పెరిగిన రద్దీ..-సమన్వయంతో ఏర్పాట్ల పర్యవేక్షణ



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిస్తున్న కనకదుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులతోపాటు భవానీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారి నామస్మరణతో కొండపై ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు వాలంటీర్లు తాగునీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. రెడ్‌క్రాస్, ఎన్‌ఎస్‌ఎస్ బృందాలు సేవలందిస్తుండగా, వైద్య బృందాలు ప్రాథమిక చికిత్స అందిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్సులు అందుబాటులో ఉన్నాయి. శాఖల మధ్య సమన్వయం: జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం వివిధ శాఖల సేవలను సమన్వయం చేస్తోంది. దేవస్థానం ఈవో వి.కె. శీనా నాయక్ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణను పర్యవేక్షిస్తున్నారు. నగర పోలీసు కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు ఆధ్వర్యంలో పోలీసులు భద్రత, రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేపడుతున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్ర ఆధ్వర్యంలో పారిశుధ్యం, పరిసరాల నిర్వహణపై సిబ్బంది దృష్టి సారిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ బృందాలు, రెడ్‌క్రాస్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు తమ సేవలను అందిస్తూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా సహకరిస్తున్నారు.

## 45వ డివిజన్ వైసిపి అభ్యర్థినిగా పిళ్ళా కళ్యాణి నామినేషన్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17: (వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 45వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థినిగా పిళ్ళా కళ్యాణి శనివారం తన నామినేషన్ దాఖలు చేశారు. పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు వెంట రాగా కళ్యాణి డివిజన్ లో పలు వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పిం చారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు పిళ్ళా దుర్గారావు మాట్లాడుతూ మాజీ మంత్రి, వైసిపి పశ్చిమ ఇన్చార్జ్ వెల్లంపల్లి శ్రీనివాసరావు ఆశీస్సులతో తన కుమార్తె ఈ పోటీలో నిలవడం జరిగిందన్నారు. తన కుమార్తె పిళ్ళా కళ్యాణిని ఆశీర్వదించి పెద్ద మెజారిటీతో గెలిపించాలని డివిజన్ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పిళ్ళా కళ్యాణి మాట్లాడుతూ తన తండ్రి పిళ్ళా దుర్గారావు పార్టీ కోసం, డివిజన్ ప్రజలకు అనేక విధాలుగా సేవలు అందించారని ,ఆయన కృషితోనే తనకు పోటీ చేసే అవకాశం కలిగిందని చెప్పారు. తనకు ఈ అవకాశం కల్పించిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావుకు,నగర మేయర్ అభ్యర్థిని రాయన భాగ్యలక్ష్మి కి కృతజ్ఞతలు తెలిపారు. తనను కార్పొరేటర్ గా గెలిపించి డివిజన్ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అయితా కిషోర్, పిళ్ళా సూరిబాబు (జగ్గు), శీరం వెంకటరావు . దు క్క హరి భాస్కర్. కొంచశీ ఏసు. గురువులు. కే నాగు. బి అమర్నాథ్. టి వరలక్ష్మి. డి ఏసు. వి త్రిమూర్తులు. జి విమల. ఎస్ డి బాబు. తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగ

దసరా పర్వదినము
భారతీయుకు ప్రియము
సరదాలతో అందరికి
పంచును సంతోషము
కోడి పందాలతో
పిల్లాపాపలతో
జరుపుకునే వేడుక
ఆనందాల హారిక
వచ్చింది విజయ దశమి
తెచ్చింది మదిని నవమి
జగతిలోన దసరా
అమితమైన సరదా
బలే బలే పండుగ
అమూల్యమైన కానుక
చూడు చూడు దసరా
ఘనమైనది చూడగా




-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# ఫ్యాషన్... నాణ్యత... నమ్మకం..

● ప్రాఫిట్ షూ కంపెని తో ప్రతి అడుగు ప్రత్యేకం ● సకుటుంబ పాదరక్షల ప్రపంచం ● ప్రాఫిట్ షూ కంపెని నూతన షోరూం నేడు ప్రారంభం ● శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య అతిధులు, ఆంధ్రప్రదేశ్ ఫుట్ వేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ప్రముఖ వ్యాపారవేత్త చుక్కపల్లి అరుణ్ కుమార్






**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో 100కు పైగా షోరూమ్‌లతో వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించిన ప్రముఖ పాదరక్షల సంస్థ ప్రాఫిట్ షూ కంపెని ఆధునిక హంగులతో స్టోర్‌ను శనివారం విజయవాడ, చిట్టినగర్, కే బీ ఎన్ కాలేజీ రోడ్డులో, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు ఎదురుగా (17, అక్టోబర్ , 2026) ఘనంగా ప్రారంభించారు.ఘుమారు మూడున్నర దశాబ్దాలు పైగా నాణ్యమైన పాదరక్షలను అందిస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతున్న ప్రాఫిట్ షూ కంపెని , ఆధునిక సదుపాయాలు, విశాలమైన షాపింగ్ వాతావరణం, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోను జనజీ లకు కావలసిన మోడళ్లు, అందుబాటు ధరలలో 99 రూపాయల నుండి 999 రూపాయల ధరలలో అందుబాటులో ఉన్నాయని అన్నారు.ప్రారంభోత్సవం సందర్భంగా వినియోగదారుల కోసం అక్టోబర్ , 17 ఄ 18 తేదీల్లో అన్ని పాదరక్షలపై ప్రత్యేకంగా 10% డిస్కౌంట్ ప్రకటించటం సంతోషంగా ఉందనిఅన్నారు ,.ఈ సంస్థ మరింత వృధిలోకి రావాలని ఆకాంక్షించారు.ప్రాఫిట్ షూ కంపెని అధినేత బి.ఎస్ కోటేశ్వరరావు వ్యాపార రంగంలో నిబద్ధతతో ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారని, అంతేకాకుండా వారు సమాజ సేవలో భాగంగా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ అనే సంస్థ ద్వారా బాలల హక్కుల పరిరక్షణకు మరియు వీధి బాలల, అనాధ బాలల రక్షణకు సంరక్షణకు అందిస్తున్న సేవలకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.గౌరవ అతిధి మాజీ కార్పొరేటర్ సంపర రాంబాబు వ్యాపార విభాగం ప్రారంభకులు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి అవసరమైన నాణ్యమైన పాదరక్షలను సరసమైన ధరలలో అందించటం గొప్ప సేవ. మహిళలు పిల్లలు యువత అందరికీ ఒకే చోట విభిన్న రకాల పాదరక్షలు లభించడం సంతోషకరం అని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. 35 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవటం చిన్న విషయం కాదు, ప్రాఫిట్ షూ కంపెని విజయానికి నిదర్శనంఅని, ఈ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ప్రాఫిట్ షూ కంపెని మేనేజింగ్ డైరెక్టర్ బి.ఎస్. కోటేశ్వరరావు మాట్లాడుతూ వినియోగదారుల సంతృప్తి మా వ్యాపార విజయానికి మూలం అని ఈ షోరూం విజయవాడ ప్రజలకు మరింత మెరుగైన షాపింగ్ అనుభూతిని అందిస్తుందని అన్నారు.విశిష్ట అతిథులు, బిల్డింగ్ ఓనర్ మరియు ప్రథమ కొనుగోలుదారులు గొట్టిముక్కల వంశీ మోహన్ మాట్లాడుతూ నాణ్యత విశ్వసనీయత సరసమైన ధరలు అనే మూడు విలువలను ప్రాఫిట్ షూ కంపెని విజయవంతంగా కొనసాగిస్తుంది ఈ స్టోర్ స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రాఫిట్ షూ కంపెని డైరెక్టర్ బోడెపూడి తేజ మాట్లాడుతూ వినియోగదారుల విశ్వాసమే మా బలం, అత్యంత నాణ్యత, ప్రపంచ స్థాయి బ్రాండ్ల అందుబాటు ధరలలో కస్టమర్లకు సేవలు అందించడమే మా లక్ష్యం. భవిష్యత్తులో మరిన్ని ఆధునిక షోరూంలను ప్రారంభించి సేవలను విస్తరిస్తాం అని తెలిపారు. విజయవాడలో లో ప్రారంభమైన ఈ 6 వ ఆధునిక స్టోర్ స్థానిక ప్రజలకు మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించనుంది. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రకటించిన ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్‌కు వినియోగదారులు విశేషంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రాఫిట్ షూ కంపెని డైరెక్టర్లు బీ .పేరయ్య, శ్రీమతి బోడేపూడి హారిక, ప్రాఫిట్ షూ కంపెని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం మేయర్ అభ్యర్థిగా షేక్ అబ్దుల్ అబీదా

**కూటమి తరఫున బరిలోకి.. నగర అభివృద్ధికి కృషి చేస్తా**



**మచిలీపట్నం అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగడంతో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థి ఎవరనే అంశంపై నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ కూటమి తమ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకుడు హసీంబేగ్ సతీమణి షేక్ అబ్దుల్ అబీదాను ప్రకటించింది.ఈ సందర్భంగా మేయర్ అభ్యర్థి షేక్ అబ్దుల్ అబీదా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరికి కృతజ్ఞతలు తెలిపారు.మచిలీపట్నం నగర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. నగర ప్రజల అవసరాలను గుర్తించి, అందరి సహకారంతో నగరాభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ పనిచేస్తానని చెప్పారు.స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీ లకు చెందినా నాయకులు కార్యకర్తలు అభిమానులు మేయర్ అభ్యర్థి ఐనా తననూ , కూటమి కు చెందినా కార్పొరేటర్లగా పోటీ చేస్తున్న అభ్యర్థులను కూడా ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా షేక్ అబ్దుల్ అబీదా విజ్ఞప్తి చేశారు. మేయర్ అభ్యర్థితో పాటు కృష్ణా జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ హసింబేగ్, నగరానికి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 55వ డివిజన్ వైసిపి అభ్యర్థిగా షేక్ హసన్ భాషా (భాషి) నామినేషన్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17: (వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో 55వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సీనియర్ నాయకులు షేక్ హసన్ భాషా (బాషి)శనివారం తన నామినేషన్ దాఖలు చేశారు. డివిజన్లోని తన స్వగృహం నుంచి పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు వెంట రాగా 55 వ డివిజన్లో పలు వీధుల్లో పర్యటిస్తూ వెళ్లి రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భాషి మాట్లాడుతూ తమ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, విజయవాడ పశ్చిమ ఇన్చార్జి వెలంపల్లి శ్రీనివాసరావు ఆశీస్సులతో తాను ఈ డివిజన్ నుంచి కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రజల ఆదరాభిమానాలతో ఈ డివిజన్ ను గెలిచి వైసిపి నాయకత్వానికి కానుకగా అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 33 వ డివిజన్ జనసేన అభ్యర్థిగా గయాసుద్దీన్(ఐజా) నామినేషన్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17: (వార్త ప్రభ ప్రతినిధి)** నగరపాలక సంస్థ ఎన్నికల్లో పశ్చిమ నియోజ కవర్గం పరిధి లో 33 వ డివిజన్ జనసేన పార్టీ అభ్యర్థిగా షేక్ గయా సుద్దీన్ (ఐజా) శనివారం నామినేషన్ దాఖలు చేశారు. భవానిపురం లోని తన కార్యాలయం నుంచి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెంటరాగా ఐజా ఊరేగింపుగా వెళ్లి తన నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా గయాసుద్దీన్ మాట్లాడుతూ జనసేనలో ఉన్న ఏకైక ముస్లిం మైనార్టీ నాయకుడు అయిన తనను జనసేన అభ్యర్థిగా ఆశీర్వదించాలని, మంచి మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎస్. కె.ఇస్మాయిల్, ఎస్ కే, మహమూద్, ఎస్.కె. మన్సూర్, ఎండి ఫిరోజ్, సోను, ఎస్కే ముజీబ్, సయ్యద్ అమీనుద్దీన్, ఎస్ కే. జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లినో ప్రభావంతో పంటల సరళి మార్పుపై రైతులకు అవగాహన...



**కృత్తివెన్ను అక్టోబర్17వార్తా ప్రభ** బంటుమిల్లి మండల వ్యవసాయ కార్యాలయంలో శనివారం జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతి రమణి ఆధ్వర్యంలో ఎల్నినో ప్రభావంతో పంటల్లో వచ్చిన మార్పుల గురించి రైతులతో చర్చించారు. ఇప్పటి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా జొన్నలు జీలుగా పెసలు మినుములు వంటి తక్కువ నీటితో పండే పంటల గురించి రైతులకు వివరించి రైతుల అభిప్రాయాలపై చర్చించారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి పార్థసారథి రైతులకు ప్రకృతి వ్యవసాయం వలన కలిగే లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ రమాదేవి, కృత్తివెన్ను వ్యవసాయ అధికారి మాధురి కిరణ్, బంటుమిల్లి వ్యవసాయ అధికారి మరియు రైతులు పాల్గొన్నారు....

## విజయవాడ 41వ డివిజన్ జనసేన కార్పొరేటర్ అభ్యర్థిని గా నామినేషన్ దాఖలు చేసిన బాడిత యమున

**ప్రజా ఆమోదంతో గెలిచి కార్పొరేషన్ లో అడుగు పెడతానని వెల్లడి**






**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** తన కుమార్తెను 41 వ డివిజన్ ప్రజలు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్, స్థానిక ఎన్నికల పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త బాడిత శంకర్ విజ్ఞప్తి విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో 41వ డివిజన్ కార్పొరేటర్ జనసేన పార్టీ అభ్యర్థిని గా తొలి నామినేషన్ దాఖలు చేసినట్లు జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్, స్థానిక ఎన్నికల పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త బాడిత శంకర్ కుమార్తె బాడిత యమున తొలి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆయన ఆశయాలని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లినట్లు తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజా సమస్యలు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కూడా కృషి చేస్తానని వెల్లడించారు. కచ్చితంగా కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి పార్టీల మద్దతుతో గెలిచి, కార్పొరేషన్ లో అడుగు పెట్టి ప్రజా సమస్యల పరిష్కారంలో ఏమాత్రం రాజీ లేకుండా పనిచేస్తానని వెల్లడించారు. అనంతరం జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్, స్థానిక ఎన్నికల పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త బాడిత శంకర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా విజయవాడ లో ప్రజాక్షేత్రంలో రాజకీయాల్లో ప్రజలకి అన్ని వర్గాల వారికి అండగా ఉంటూ తన వంతు సహాయ కార్యక్రమాలు నిస్వార్థంగా పశ్చిమ నియోజకవర్గ ప్రజలతో పాటు విజయవాడ నగరవాసులకు అందించినట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను నేతృత్వంలో తన కూతురు నేడు పోటీ చేయడానికి అవకాశం ఇచ్చిన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున పోటీ చేస్తున్న నా కుమార్తె బాడిత యమునను ఆశీర్వదించి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గాజు గ్లాస్ పై ఓటు వేసి ప్రజలు గెలిపించాలని కోరారు. విజయవాడ నగరం మేయర్ గా పోటీ చేస్తున్న వంగవీటి రాధాకృష్ణ ఓటు కూడా గాజు గ్లాస్ పై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా లీగల్ సెల్ కన్వీనర్ గంజి పవన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ కర్రం దివాకర్, కృష్ణాజిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ రాజా నాయుడు, గుండాల నాని తదితరులు పాల్గొన్నారు.

## 35 వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థిని గా ఎద్దు జీవమణి నామినేషన్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17 :(వార్త ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో 35వ డివిజన్ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పశ్చిమ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రివర్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు బలపరిచి 35వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎద్దు సురేష్ సతీమణి శ్రీమతి ఎద్దు జీవమణి ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా శనివారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూజివీడులో వైఎస్సార్‌సీపీకి గట్టి ఎదురుదెబ్బ

● మంత్రి కొలుసు పార్థసారథి సమక్షంలో టీడీపీలోకి చేరిన 36వ వార్డు వైఎస్ఆర్సిపి
● ముఖ్యనాయకులు ఎదురేసి ఎరకయ్య వారి ఐదుకుటుంబాలు వారు సుమారు 20 మంది చేరికలు




**నూజివీడు, అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి):** నూజివీడు మంత్రి క్యాంపుకార్యాలయంలో శనివారం స్థానిక 36వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు ఎదురేసి ఎరకయ్య వారి ఐదుకుటుంబాలు వారు సుమారు 20 మంది రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సమక్షంలో పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి, ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీ ముఖ్యనాయకులు, నాయకులు, పార్టీకార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామాలు చేసి తెలుగుదేశం పార్టీలో చేరడం శుభపరిణామం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి సారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజాసమస్యలు పరిష్కారంలో చూపిస్తున్న చిత్తశుద్ధి, నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి టీడీపీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పార్టీని నమ్ముకుని వచ్చిన నాయకులను, కార్యకర్తలను సముచిత రీతిలో గౌరవించి అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎదురేసి ఎరకయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఈ రోజు మంత్రి కొలుసు పార్థసారథి సమక్షంలో టీడీపీలో చేరుట చాలా ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో వార్డులో, గ్రామాల్లో, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీబలోపేతానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ అమ్మ వారికి సారి సమర్పించిన పాలక మండలి సభ్యులు, అధికారులు





**పెనుగంచిప్రోలు - అక్టోబర్ 17( వార్త ప్రభ )** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఇంద్రకీలాద్రి క్షేత్రానికి పెనుగంచిప్రోలు దేవస్థానం ఆలయ అధికారులు పాలకమండలి సభ్యులు శనివారం మధ్యాహ్నం సారెను సమర్పించారు.ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు పెనుగంచిప్రోలు దేవస్థానం అధికారులకు పాలకమండలి సభ్యులకు స్వాగతం పలికారు. అమ్మవారికి సారి సమర్పించిన అనంతరం వేద పండితులు పెనుగంచిప్రోలు దేవస్థానం అధికారులకు పాలకమండలి వారికి వేద ఆశీస్సులు అందజేయగా ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ ( గాంధీ,) వారికి అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాలు అందజేశారు...

## అబ్దుల్ అబీదాకు మేయర్ టికెట్ ఇవ్వడం హర్షణీయం

**తెలుగు యువత అధ్యక్షులు యండీ సలీమ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు కలీల్**





**మచిలీపట్నం :అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డా. హసీమ్ బేగ్ సతీమణి షేక్ అబ్దుల్ అబీజా బేగంకు మచిలీపట్నం టీడీపీ మేయర్ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల తెలుగు యువత మచిలీపట్నం నియోజకవర్గ అధ్యక్షులు యండీ సలీమ్, టీడీపీ మైనార్టీ సెల్ మచిలీపట్నం టౌన్ అధ్యక్షులు కలీల్ హర్షం వ్యక్తం చేశారు. పార్టీకి విధేయుడుగా ఉంటున్న మైనార్టీలకు మేయర్ టికెట్ ఇవ్వడం మైనార్టీల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి హసీమ్ బేగ్ కుటుంబం ప్రజాసేవలో నిరంతరం పరితపించిందన్నారు. హసీమ్ బేగ్ తండ్రి జనాబ్ కలీం బేగ్ 13వ వార్డు నుండి మూడు సార్లు, వారి తల్లి పర్వీన్ బేగం ఒకసారి కౌన్సిలర్ గా పని చేసి వార్డు అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారన్నారు. మున్సిపల్ పరిపాలనలో మంచి పట్టు ఉన్న కలీం బేగ్ కోడలు అబ్దుల్ అబీదాకు మేయర్ టికెట్ ఇవ్వడం హర్షణీయమన్నారు. మేయర్ గా అబీదాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కాపా శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి...



**నూజివీడు:అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నూజివీడు మండల ఎంపీపీ అభ్యర్థిగా సీనియర్ నాయకులు నూజివీడు మాజీ ఏఎంసీ ఛైర్మెన్ మాజీ సీనియర్ నాయకులు ఈరోజు మంత్రి కొలుసు. పార్ధ సారధి కోరిక మేరకు బూర్వంచ గ్రామమం నుంచి పోటీ చేస్తున్న కాపా శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు.

# జగన్మాత కృపా కటాక్షం ప్రజలందరి పై ఉండాలి

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు.





**శేరిలింగంపల్లి, అక్టోబరు 17 (వార్తా ప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో దేవి నవరాత్రుల సందర్భంగా శ్రీ దేవి నవరాత్రి ఉత్సవ మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ పాల్గొని జగన్మాత అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, జగన్మాత అమ్మవారి కృపాకటాక్షాలు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని మనసారా ప్రార్థించినట్లు తెలిపారు.

# కనకదుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నదానం ప్రారంభం

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి టిఆర్ఎస్ నాయకులు వర్మ రాఘువేంద్రరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పాల్వంచ పట్టణంలోని జ్యోతినగర్‌లో కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారిని టీఆర్ఎస్ నాయకుడు, ఆలయ చైర్మన్ వనమా రాఘవేందర్ దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, లోకకల్యాణం, ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, గ్రామాభివృద్ధి కోసం ప్రార్థించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దైవదర్శనానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదం అందించడం ఎంతో పుణ్యప్రదమైన సేవ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అన్నదానం మహాదానమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ద్వారా ఆధ్యాత్మిక తృప్తితో పాటు మానవతా విలువలు పెంపొందుతాయని అన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. భక్తి, సేవాభావంతో నిర్వహించే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు, భక్తులు, స్థానిక నాయకులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# కొండపల్లిలో రెండో రోజు 16 నామినేషన్లు

## - నేడే నామినేషన్లకు ఆఖరు.. భారీగా దాఖలయ్యే అవకాశం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రెండో రోజు శనివారం నామినేషన్లు ఊపందుకున్నాయి. నామినేషన్ల ప్రారంభమైన మొదటి రోజు స్వతంత్ర అభ్యర్థి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. రెండోరోజు దాదాపు 16 నామినేషన్లు దాఖలయ్యాయి. టీడీపీ, జనసేన, సీపీఎం, స్వతంత్ర అభ్యర్థులు ర్యాలీగా వచ్చి నామినేషన్లు వేశారు. టీడీపీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులుగా 10 మంది, జనసేన పార్టీ నుంచి ఇద్దరు, సీపీఎం నుంచి ఇద్దరు, స్వతంత్రులు ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లకు ఆదివారం చివరి రోజు కావడంతో టీడీపీ, వైసీపీ చైర్ పర్సన్ అభ్యర్థులతో పాటు వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు భారీగా దాఖలు చేసే అవకాశం ఉంది.

# శ్రీ మహా లక్ష్మి గా దర్శనం ఇస్తున్న శ్రీ కనక దుర్గమ్మ అమ్మ వారు



**పెనుగంచిప్రోలు – అక్టోబర్ 17( వార్త ప్రభ )** శ్రీ దేవి శరన్నవరాత్రులులో భాగంగా పెనుగంచిప్రోలు అంబేద్కర్ డౌన్ సెంటర్ లో శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన మండపం నందు 7 వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి గా దర్శనం ఇస్తున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు.. ఈ సందర్భంగా హెడ్ కానీ స్టేబుల్ జొన్నలగడ్డ పెద్ద గోపాలరావు రావాణా సూరుడు రావాణాబ్రాహ్మ వేసాధారణలో భక్తుల ను ఆనందిం ప జేశారు..



# ప్రజలకు మరింత చేరువగా ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తాను..

## డివిజన్ 3 కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు ఎన్నిక.





**జవహర్ నగర్ అక్టోబర్ 17 (వార్తా ప్రభ):** డివిజన్లోని ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని జవహర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఆశయాలు సిద్ధాంతాల పటిష్టతకు పాటుపడతానని జవహర్ నగర్ డివిజన్ 3 కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ 3 జనరల్ సెక్రటరీగా సీనియర్ నాయకులు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ 3 పూర్తిస్థాయి కమిటీ నియామకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లను జవహర్ నగర్ డివిజన్ 3 కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జనరల్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి మాజీ మేయర్ డివిజన్ అధ్యక్షులు దొంతగాని శాంతి కొటేష్ గౌడుకు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో క్రమశిక్షణతో నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. జవహర్ నగర్ డివిజన్ 3 పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆశయాలు సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తల సమన్వయంతో ప్రజలకు మరింత చేరువగా ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బల్లి శ్రీనివాస్, కొలిపాక సాయికిరణ్, కన్నబోయిన రాజు యాదవ్, గండి సునీత, రేణుక, నాచారం కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ లో ఘోర రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

## ఆర్టీసీ బస్సు కింద నలిగి జియో మార్ట్ డెలివరీ బాయ్ దుర్మరణం!



**జవహర్ నగర్, అక్టోబర్ 17 (వార్తా ప్రభ):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్‌నగర్ అంబేద్కర్ నగర్ ప్రాంతంలో శనివారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. జియోమార్ట్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న యువకుడిని ఆర్టీసీ బస్సు రూపంలో మృత్యువు కబళించింది. జవహర్ నగర్ ఎస్ హెచ్ ఓ సైదులు,వెల్లడించిన వివరాల ప్రకారం జవహర్‌నగర్ అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన గంధమల్ల స్వామి (32) జియోమార్ట్‌లో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం స్వామి తన యాక్టివా 6జి స్కూటర్‌పై (చస్సిస్ No. ఎం ఈ 4జేకె 361ఏం ఎస్ జి 236520) అంబేద్కర్ నగర్ సమీపంలోని రోజ్ గార్డెన్ వద్ద డెలివరీ పూర్తి చేసుకుని దమ్మాయిగూడ వైపు బయలుదేరాడు. అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న ఆర్టీసీ బస్సు (నెం. టీ ఎస్ 08జెడ్ 0171) డ్రైవర్ అత్యంత నిర్లక్ష్యంగా, అతివేగంగా బస్సును నడుపుతూ ఓవర్‌టేక్ చేసే క్రమంలో స్వామి వెళ్తున్న స్కూటీ కుడి వైపున బస్సుతో ఢీకొట్టాడు. దీంతో స్వామి కిందపడిపోగా, బస్సు వెనుక చక్రం ఆయన తలపై నుంచి దూసుకెళ్లింది. ఈ ఘోర ప్రమాదంలో స్వామి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

**పోలీసుల కేసు నమోదు:** మృతుని తల్లి గంధమల్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యపు డ్రైవింగే ఈ ప్రమాదానికి కారణమని భావిస్తూ, భారతీయ న్యాయ సంహిత (బీ ఎన్ ఎస్ ) సెక్షన్ 106(1) కింద కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. దర్యాప్తు అధికారి శ్రీ ఆర్. రామకృష్ణ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి సీఆర్ . నెం : 1458/2026 గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో అంబేద్కర్ నగర్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అందుబాటులో ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.నాగలక్ష్మి



**విజయవాడ, అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రెండో సాధారణ మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఎన్నికలకు సంబంధించి ఎన్టీఆర్ జిల్లాకు సాధారణ ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన ఐఏఎస్ అధికారి, ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ .నాగలక్ష్మి క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలిస్తూ ఎన్నికల ప్రక్రియ సజావుగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పాక్షికతకు ప్రాధాన్యతనిస్తూ, ఎన్నికల నియమావళి అమలుకు సంబంధించి ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ దృష్టికి తీసుకురావాల్సిన ఫిర్యాదులు లేదా సమస్యలు ఉంటే సాధారణ ఎన్నికల పరిశీలకురాలిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ మేరకు ఎన్నికల పరిశీలకురాలు నాగలక్ష్మికి లిలిఫోన్ నంబర్ 7680980032 ద్వారా లేదా mdapgenco2025@gmail.com ఈ-మెయిల్ చిరునామాకు ఫిర్యాదులు, ఎన్నికలకు సంబంధించిన వివరాలను తెలియజేయవచ్చని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి గడువుతో కూడిన కార్యాచరణ చేపట్టాలి

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ప్రతినిధి బృందం



**హైదరాబాద్: అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జర్నలిస్టులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం గడువుతో కూడిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ప్రతినిధి బృందం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ప్రతినిధి బృందం కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ హైదరాబాద్‌కు నామమాత్రపు ధరకు స్థలం కేటాయింపు, జర్నలిస్టులకు హెల్త్ కార్డుల జారీ, ఇళ్ల స్థలాల కేటాయింపు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించడం వంటి ప్రధాన అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లింది. ప్రెస్ క్లబ్ హైదరాబాద్ స్థలానికి సంబంధించిన ఫైల్ తన వద్ద పెండింగ్‌లో ఉందని, దానిని ఒకటి రెండు రోజుల్లో క్లియర్ చేస్తానని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలపై చర్చించి పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. ఈ ప్రతినిధి బృందంలో ప్రెస్ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎస్. విజయ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ వారికుప్పల, కోశాధికారి రమేష్ వైట్ల, సీనియర్ జర్నలిస్టులు ఆర్. రవికాంత్ రెడ్డి, నేమాని భాస్కర్ పాల్గొన్నారు.

# 30వేల మంది అన్నసామరాధనకు వంటకాల తయారీ ప్రారంభం....



**గుడ్లవల్లేరు:అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ద స రా నవరాత్రులను పురస్కరించుకుని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో ఆదివారం దుర్గాష్టమిని పురస్కరించుకొని సందర్భంగా నిర్వహించే 30 వేల మంది భక్తులకు మహా అన్న సమారాధన నిర్వహించనున్నారు శనివారం సాయంత్రం వంటకాల తయారీ పూజలను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు(మోహన్), ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల చేతుల మీదగా ప్రారంభించారు. దేవస్థాన ధర్మకర్తలు తూము రాజ్యలక్ష్మి, గుడ్లవల్లేటి వాణి, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్రబాబు, మన్నెం వీర నాగేంద్రరావు, ముంగం ఆంజనేయులు, నూతలపాటి లక్ష్మీ పావని, పెద్దిబోయిన శ్యామల దేవి, ఉస్తేల కోటేశ్వరమ్మ, పెన్నేరు వీర వెంకట నాగ లీల శేఖర్, దేవస్థాన ముఖ్య అర్చక ఆర్.ఎస్.సి.ఎస్.సంతోష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు షరతులతో బెయిల్

**ఢిల్లీ** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు న్యూఢిల్లీలోని మందిర్ మార్గ్ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టు శనివారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. 50,000 వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని ఆదేశించిన న్యాయస్థానం, ఆయన విడుదలకు మార్గం సుగమం చేసింది. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 126, 170 ప్రకారం, ఏడాది పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదన్న షరతుకు ఆయన కట్టుబడి ఉండాల్సి ఉంటుంది. ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో సీజేపీ తలపెట్టిన 'లెహ్రా దో తిరంగా' నిరసన యాత్రకు ముందు, శుక్రవారం ఢిల్లీ పోలీసులు ఆయనను ముందుజాగ్రత్త చర్యగా అదుపులోకి తీసుకున్నారు. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 126, 170 కింద ఆయనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నిరసన యాత్రకు ముందు సుమారు 20 మందికి పైగా పోలీసులు దీప్కే నివాసానికి వెళ్లి ఆయనకు రెండు నోటీసులు అందజేశారు. కన్నాట్ ప్లేస్ పరిసరాల్లో ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించడం వల్ల తొక్కిసలాట జరిగే అవకాశం ఉందని, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడే ప్రమాదం ఉన్నందున అక్కడ నిరసనలు చేపట్టరాదని ఒక నోటీసులో పేర్కొన్నారు. గతంలో సమర్పించిన బాండ్ షరతులను ఉల్లంఘిస్తున్నారని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ జారీ చేసిన రెండో నోటీసులో పోలీసులు హెచ్చరించారు. అక్టోబర్ 10న కూడా దీప్కే, ఆయన సహచరులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను పోలీసులు ముందుజాగ్రత్తగా అదుపులోకి తీసుకున్నారు. ఏడాది పాటు శాంతియుతంగా ఉంటామని హామీ ఇస్తూ, ఒక్కొక్కరు రూ. 50,000 పూచీకత్తు సమర్పించి వారు విడుదలయ్యారు. సీజేపీ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్‌లో 'లెహ్రా దో తిరంగా' యాత్రను నిర్వహించాలని నిర్ణయించింది.

# నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలి.

## - అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,అక్టోబరు 17 (వార్తాప్రభ):**చందానగర్ పీజేఆర్ స్టేడియం రోడ్డులోని దుర్గాభవాని అమ్మవారి మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, శేరిలింగంపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తున్న కాలనీవాసులు, ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ యాదవ్, స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక - ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,అక్టోబరు 17 (వార్తాప్రభ):**తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో శాసన మండలి సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శాసన మండలి కార్యదర్శి డాక్టర్ వి. నరసింహాచార్యులు, శాసనసభ కార్యదర్శి రెండ్ల తిరుపతితో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆనందానికి, ఆచార సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. తొమ్మిది రోజులపాటు మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి వేడుకలు నిర్వహించడం ఆనందదాయకమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆడపడుచుల తోపాటు శేరిలింగంపల్లి నియోజకవర్గ మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలను నిర్వహించిన ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ సుధాకర్, శాసన మండలి సచివాలయ ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# కూటమి చైర్మన్ అభ్యర్థిగా కన్నెకంటి అమూల్య

## అమూల్య పేరు ఖరారు చేసిన టిడిపి అధిష్టానం నేడు నామినేషన్ దాఖలు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కన్నెగంటి అమూల్య పేరును టిడిపి అధిష్టానం ఖరారు చేసింది. ఎస్సీ సామాజిక వర్గంలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే క్రమంలో అమూల్య పేరు ఖరారు చేసినట్టు తెలుస్తుంది. ఐవిఆర్ఎస్ సర్వేలో కూడా మైలవరం అమూల్యకు కొండపల్లి టిడిపి మెజార్టీ కార్యకర్తలు మద్దతు తెలిపినట్టు తెలుస్తుంది. నేడు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి నామినేషన్ దాఖలు చేయనున్నారు అమూల్య.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన హయత్ నగర్ మాజీ కార్పొరేటర్.

## ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.



**ఎల్.బి.నగర్, అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సీతారాంపురం, శారదా నగర్, హైకోర్టు కాలనీ, రాజప్ప నగర్‌లలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అమ్మవారి కృపతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బండారి భాస్కర్, గంగాని శ్రీనివాస్, అరుణ్, ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# అస్త్ర శాస్త్రాలను స్థానిక ఎన్నికల లక్ష్యంగా తమ అమ్ముల పొదిలో సిద్ధం చేస్తున్న కూటమి పార్టీలు



**విస్సన్నపేట అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండలంలో కలగర, పుట్రెల ,చశీద్రుపట్ల తదితర గ్రామాలలో స్థానిక ఎన్నికల అభ్యర్థుల ఎన్నిక విషయంలో గెలుపే లక్ష్యంగా తమ అభ్యర్థులు నిలిపేందుకు గ్రామ పార్టీ అధ్యక్షులతో పాటు పార్టీ పెద్దలు పాల్గొన్నారు. కలగర గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకటేశ్వరరావు, పుట్రెల గ్రామం అరిగే శ్రీనివాసరావు, చశీద్రుపట్ల వడ్లమూడి మాధవరావు అన్ని సమావేశాలలో మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, తిరువూరు నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు పాల్గొన్నారు. కలగర పంచాయతీ పరిధిలో జరిగిన సమావేశంలో గరిమెళ్ళ భాస్కరరావు చెరువు కమిటీ చెన్నారావు పగుట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లికి ఘన నీరాజనం

**-కాకర్ల వీధి ఆలయంలో విద్యార్థుల సరస్వతి పూజ**



**గుడివాడ,అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని స్థానిక కాకర్ల వీధిలోని రుక్మిణీ సహిత శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో శనివారం సరస్వతి పూజలు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఈవో వేణుగోపాలరావు, పాలకమండలి అధ్యక్షులు అంగడాల సతీష్‌ల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకుల పర్యవేక్షణలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజల్లో సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# శ్యామలాంబ సన్నిధిలో ఐజి రామకృష్ణ దంపతులు

**-ఐజి దంపతులను సత్కరించిన ఈ.వో. వాసు దంపతులు..**



**కైకలూరు,అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంటెలిజెన్స్ ఐజి పంద్రంగి హనుమత్ దుర్గా రామకృష్ణ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో యార్లగడ్డ వాసు -పద్మ దంపతులు అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రం అందజేసి ఐజి దంపతులను ఘనంగా సత్కరించారు. శనివారం అమ్మవారు శ్రీ ధాన్యలక్ష్మీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి పుష్పాలంకరణను కంతేటి రామలక్ష్మణ నాగవరప్రసాద్ -అలివేలు ప్రసన్నకుమారి దంపతులు చేయించారు. గుడివాడకు చెందిన చిన్నికృష్ణ మహిళా మురళి కోలాట బృందం., హేమ గౌడ్ ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శన, కుమారి కూరెళ్ల లక్ష్మీ జ్యోతి బృందం చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన, గుడివాడ కళాకారుల నాటక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జంపన రామలింగరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, కనక లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ముత్యాల వెంకట సుందర శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఉచిత మెగా వైద్య శిబిరం

**-గుండె, నరాల మెదడు సమస్యలకు పరీక్షలు**

**గుడివాడ,అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణ ప్రజలకు శుభవార్త. రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నారు. కీ.శే. డా. టి. లక్ష్మీ పెరుమాళ్ళు, కీ.శే. ప్రభావతి, కీ.శే. చలసాని చౌదరి రాయన్ గార్ల జ్ఞాపకార్థం ప్రతి నెల మొదటి, 3వ ఆదివారం ఈ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల క్యాంప్ రేపు అంటే అక్టోబర్ 18, ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. స్థలం : ప్రభావతి గార్డెన్స్, కొత్త బొమ్మ సెంటర్, పామర్రు రోడ్, గుడివాడ.డా. పిన్నమనేని సిద్దార్థ మెడికల్ కాలేజ్ & హాస్పిటల్ వారి సహకారంతో జరిగే ఈ క్యాంపులో గుండె, నరములకు సంబంధించిన ఈ.సి.జి మరియు జనరల్ పరీక్షలు, మెదడు, వెన్నెముక, పక్షవాతం వంటి సమస్యలకు అనుభవజ్ఞులైన డాక్టర్లచే వైద్య పరీక్షలు చేసి తగు సలహాలు ఇచ్చి, ఉచితంగా మందులు ఇవ్వబడును. గుడివాడ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని రోటరీ క్లబ్ అధ్యక్షులు జి. కిరణ్ బాబు, కార్యదర్శి జి. నరేష్ లు కోరారు. సంప్రదించవలసిన వారు: రోటేరియన్. డా. పి. సూర్యచంద్రరావు - సెల్: 9441361850, 9502853678

# గుడివాడలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

## -వివిధ అలంకారాలలో దర్శనమిస్తున్న అమ్మవార్లు



**గుడివాడ,అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా గుడివాడ పట్టణంలో శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని ప్రధాన దేవాలయాల్లో అమ్మవార్లు వివిధ అలంకారాలలో భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు.

**పాటిమీద జగన్నాథపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో...** శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శనివారం శ్రీ ధాన్యలక్ష్మి అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం, ఆరోగ్యం కొరకు శ్రీ ధన్వంతరి హోమం నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్ల కృపాకటా క్షాలు పొందాలని ఆలయ కార్యనిర్వహణాధికారి కె వి గోపాలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ లింగం చిట్టిబాబు, ఈ సంవత్సర దసరా వార్షిక కర్తలు యార్లగడ్డ రాజేష్ బాబు, శివతేజ దంపతులు తెలిపారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఎక్కడా లేని విధంగా హోమాది కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని అర్చ కులు వేదాంతం అప్పలాచార్యులు తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు, చందు శ్రీనివాసరావు, వేదాంతం కృష్ణవేణి, పంతంగి హేమ, జోగి సాంబశివరావు, పిచ్చేటి రాజేశ్వరరావు, గూడపాటి సుజాత తదితరులు పాల్గొన్నారు.

**భీమేశ్వర స్వామి ఆలయంలో...** బంటుమిల్లి రోడ్డులోని శ్రీ గంగా పార్వతీ సమేత భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఏడవ రోజు శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

**గౌరీశంకర్ స్వామి ఆలయంలో...** శ్రీ గౌరీశంకర్ స్వామి వారి దేవస్థానంలో దేవీ నవరాత్రుల సందర్భంగా ఏడవ రోజు శ్రీ ధనలక్ష్మీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు.

# బొమ్ములూరులో వైభవంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

**● రూ.లక్ష విలువైన కొత్త నోట్లతో లక్ష్మీదేవి అలంకారం.. భవానీ భక్తులకు వైద్య శిబిరం**





**హనుమాన్ జంక్షన్,అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్-- ఏలూరు ప్రధాన జాతీయ రహదారి పక్కన బొమ్ములూరులోని 1947 ఐఎన్‌సీ లెదర్ ఇండస్ట్రీలో విశ్వహిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు అమ్మవారిని రూ.లక్ష విలువైన కొత్త రూ.500 నోట్లతో లక్ష్మీదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా పుట్టగుంట సతీష్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత 18 సంవత్సరాలుగా ఇక్కడ భవానీ భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు 24 గంటల పాటు వసతి, అన్నప్రసాద సౌకర్యాలు కల్పిస్తున్నారు.

**భవానీ భక్తులకు వైద్య శిబిరం..** భక్తుల సౌకర్యార్థం శనివారం కానుమోలు ఆయుర్వేద వైద్యశాల వైద్యురాలు డాక్టర్ కె. వాహిని ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. తెలుగు రైతు నియోజకవర్గఅధ్యక్షుడు చింతల వెంకట శివ అప్పారావు, శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ వాహిని సూచనల మేరకు డాక్టర్ పుట్టగుంట సతీష్ కుమార్ భవానీ భక్తులకు అవసరమైన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేగిరెడ్డి బాలాజీ, వేగిరెడ్డి నాని, వేగిరెడ్డి సాయి, నందిగం స్వామి, సీనియర్ జర్నలిస్టులు తాడి రంగారావు, మేడేపూడి రాజా, అక్కినేని ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పెడన మున్సిపాలిటీలో రెండో రోజు 25 వార్డు నామినేషన్లు



**●చైర్‌పర్సన్ పదవికి 2 నామినేషన్లు**

**పెడన,అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** రెండో విడత పట్టణ స్థానిక సంస్థల సాధారణ ఎన్నికల్లో భాగంగా పెడన మున్సిపాలిటీలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. మున్సిపాలిటీలోని 28 వార్డులకు రెండో రోజైన శనివారం వివిధ పార్టీలకు చెందిన 25 మంది అభ్యర్థులు వార్డు సభ్యులుగా నామినేషన్లు దాఖలు చేశారు. తొలి రోజు ఇద్దరు నామినేషన్ వేయగా రెండు రోజులకు కలిపి మొత్తం 27 నామినేషన్లు దాఖలయ్యాయి. వార్డు సభ్యుల పదవికి పార్టీల వారీగా దాఖలైన నామినేషన్లు మొత్తం- వైఎస్ఆర్‌సీపీ -- 1- టీడీపీ --6 - జనసేన 2 స్వతంత్రులు -- 1 చైర్‌పర్సన్ పదవికి ఇప్పటివరకు రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో వైఎస్ఆర్‌సీపీ తరఫున కటకం నాగకుమారి స్వతంత్ర అభ్యర్థి తరపున ఒకటి దాఖలు అయ్యాయి.

# స్నేహితులు, సేవా సంస్థల మధ్య సుధాకర్ బర్త్ డే వేడుక..



**గుడివాడ,అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** కాపు సేవా సమితి, లైన్స్ క్లబ్ సభ్యులు, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు వడ్లమూడి సుధాకర్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. గుడివాడ పట్టణంలోని ఆయన నివాసం వద్ద కాపు సేవా సమితి, లైన్స్ క్లబ్ సభ్యులు, వైఎస్ఆర్సీపీ నాయకులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుధాకర్ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు శివ, సత్యనారాయణ, విశ్వం శెట్టి కిషోర్, ఉప్పలపాటి సతీష్, గంటా చంద్రశేఖరరావు, కాపు సేవా సమితి సభ్యులు అడపా అప్పారావు, ఆత్మకూరు మల్లేశ్వరరావు, వెంపల అప్పారావు, ఏలూరు వీరయ్య, పిల్లా కనకారావు, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలేటి చంటి, సాయన దుర్గాప్రసాద్, గంటా సురేష్, మిత్ర బృందం బోడి శివకుమార్, పోలుకొండ చంటి, తోట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడకు జాతీయ గౌరవం..

**● జేసీఐ ఇండియా కమిటీలో అప్పాజీకి చోటు**



**గుడివాడ,అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** జేసీఐ గుడివాడ పూర్వాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది జి.ఎల్.ఎన్.వి అప్పాజీకి జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మక పదవి లభించింది. జేసీఐ ఇండియా మెంబర్ షిప్ ప్రొఫైల్ పాలసీ కమిటీ సభ్యునిగా ఆయనను జేసీఐ ఇండియా నియమించింది. ఈ సందర్భంగా జేసీఐ గుడివాడ అధ్యక్షులు సలీం, జేసీఐ రీజియన్ చైర్మన్ సిహెచ్. మల్లిక్, జోన్ డైరెక్టర్ ఉరిటి రామారావు, పాస్ట్ జోన్ ప్రెసిడెంట్ జి.ఎస్.ఎన్ వర్మ, పూర్వ అధ్యక్షులు సనకా సుబ్బారావు, కోశాధికారి కార్తీక్, జోన్ ఆఫీసర్ జి.ఎస్.ఆర్ అరవింద్ తదితరులు అప్పాజీని ఘనంగా సత్కరించారు. జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పదవికి అప్పాజీ నియమితులు కావడం గుడివాడకు గర్వకారణమని, ఆయన మరింత సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించాలని వక్తలు ఆకాంక్షించారు.

# స్ట్రాంగ్ రూమును పరిశీలించిన మండల అధికారులు



**విస్సన్నపేట,అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో జిల్లా పరిషత్ హై స్కూలు నందు ఉన్న బ్యాలెట్ బాక్సులు భద్రపరిచే స్ట్రాంగ్ రూమును ఎంపీడీవో సిహెచ్ చినరాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఎస్ఐ అర్జున రాజు, డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ తదితరు లు ప్రత్యక్షంగా పరిశీలించారు. మండల పరిధిలో పలు గ్రామాలలో ఎంపీపీ ఎంపీటీసీ జడ్పీటీసీలకు సంబంధించి పోలైన ఓట్లకు సంబంధించిన బాక్సులను జిల్లా పరిషత్ స్ట్రాంగ్ రూము నందు పోలీస్ మరియు సీసీ కెమెరాలు నిఘాలో ఉంచడం జరుగుతుందన్నారు.

# ప్రజా అభివృద్ధే లక్ష్యం.. ప్రజాసేవే ధ్యేయం

**● బాపులపాడు జెడ్పీటీసీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా: అంబళ్ళ రాజ్ కుమార్**



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** బాపులపాడు మండల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రానున్న జెడ్పీటీసీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు అంబళ్ళ రాజ్ కుమార్ తెలిపారు. అధికారం, పదవుల కోసం కాకుండా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి ప్రజల తరఫున గొంతుకగా నిలవాలనే ఉద్దేశంతో ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక పౌరుడిగా దగ్గర నుంచి గమనించానని, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మండలంలోని పెద్దలు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు తనను ఆదరించి ఆశీస్సులు అందించాలని కోరారు. ప్రజల సూచనలు, సహకారంతో బాపులపాడు మండలాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అంబళ్ళ రాజ్ కుమార్ వెల్లడించారు.

# ఎన్నికల కురుక్షేత్ర సంగ్రామంలో దింపేందుకు లక్కీ జాక్పాట్ లను సిద్ధం చేసుకుంటున్న వైసిపి



**విస్సన్నపేట,అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి ఎంపీపీ ఓసి మహిళ, జడ్పిటిసి బీసీ మహిళ రిజర్వేషన్లు విడుదల కావడంతో ప్రతిపక్ష వైసిపి పోల్ మేనేజ్మెంట్ లో అపార అనుభవం కలిగిన రాజకీయ చాణిక్యుల సలహా సంప్రదింపులతో పథక రచన చేస్తున్నట్టు తెలుస్తోంది.ఎన్నికల కురుక్షేత్ర సంగ్రామంలో గెలుపు గుర్రాలను దింపేందుకు గ్రామాల వారీగా గెలుపే లక్ష్యంగా చాప కింద నీరులా సిద్ధం చేసుకున్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం అందుతుంది. గతంలో విజయం సాధించిన విధంగా ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను గెలిపించుకునే లక్ష్యంగా ఎంపీటీసీ అభ్యర్థుల సెలక్షన్స్ లో సామాజిక రాజకీయ ఆర్థిక గణాంకాలను గుణిస్తూ తమదైన శైలిలో ముందడుగు వేస్తున్నట్లు కోసమెరుపుగా చెప్పుకుంటున్నారు.

# శ్రీపీఠంలో ఘనంగా మహాసరస్వతీ పూజ





**కాకినాడ,అక్టోబర్ 17 (వార్తాప్రభ) :** విద్యార్థులు చదువులో రాణించడంతో పాటు సృజనాత్మకత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని పూజ్యశ్రీ పరిపూర్ణానంద స్వామివారు ఆకాంక్షించారు. మహాగణపతి, మహాసరస్వతీ దేవి అనుగ్రహంతో పాటు గురువుల మార్గదర్శకత్వం విద్యార్థుల అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. చదువుతో సాధించిన ఉన్నత స్థానాన్ని వ్యక్తిగత అభివృద్ధికే పరిమితం చేయకుండా, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయం చేయడం ద్వారా సమాజానికి తిరిగి సేవ చేయాలని పిలుపునిచ్చారు. శనివారం ఉదయం వేలాదిమంది విద్యార్థులచే శ్రీ పీఠం ఆవరణలో మహా సరస్వతి పూజ జరిగింది. అలాగే అనేకమంది విద్యార్థులచే అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ రెండు కార్యక్రమాల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీపూర్ణనంద స్వామి వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువును ప్రారంభించే ముందు మహాగణపతి, మహాసరస్వతీ దేవి, గురువులను స్మరించుకోవాలని సూచించారు. మహాగణపతి అనుగ్రహం వల్ల రచనా నైపుణ్యాలు, విషయంపై పట్టు, సాహిత్యంపై అవగాహన పెరుగుతాయని వివరించారు. సరస్వతీ దేవి అనుగ్రహం జ్ఞానం, సృజనాత్మకత, జ్ఞాపకశక్తి వికాసానికి తోడ్పడుతుందని తెలిపారు. ప్రస్తుతం కంప్యూటర్లు, జీపీఎస్, కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలు ఎన్నో విషయాలను క్షణాల్లో అందిస్తున్నాయని, అయితే వాటిని సృష్టించింది మానవ మేధస్సేనని గుర్తుచేశారు. మనిషిలోని జ్ఞానం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత సక్రమంగా వికసిస్తేనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయని చెప్పారు. విద్యార్థులు చదివిన విషయాలను గుర్తుంచుకోవడంతో పాటు, వాటిని సందర్భానుసారంగా ఉపయోగించుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

**గురువు చూపిన మార్గంలో స్వతంత్రంగా ఎదగాలి..** విద్యార్థుల జీవితంలో గురువుల పాత్ర అత్యంత కీలకమని పరిపూర్ణానంద స్వామివారు పేర్కొన్నారు. గురువులు విద్యార్థులకు పాఠ్యాంశాలు, సూత్రాలు, లెక్కలు, విషయాల మధ్య సంబంధాలు, వాటిని అన్వయించే విధానాలను నేర్పిస్తారని వివరించారు. విద్యను అభ్యసించిన తర్వాత వృత్తి జీవితంలో ప్రతి చిన్న విషయానికీ ఇతరులపై ఆధారపడకుండా, నేర్చుకున్న జ్ఞానాన్ని సొంత ఆలోచనాశక్తితో ఉపయోగించుకోవడమే నిజమైన సృజనాత్మకత అని తెలిపారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, మహాగణపతి, మహాసరస్వతీ దేవి, గురువుల అనుగ్రహాన్ని ప్రతిరోజూ స్మరించుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించే క్రమంలో నాలుగు అంశాలను దృష్టిలో పెట్టుకోవాలని స్వామివారు సూచించారు. కుటుంబ పరిస్థితులు చదువుకు ఆటంకం కలిగించకూడదని, స్నేహం ఆనందాన్ని పంచేదిగా ఉండాలే తప్ప లక్ష్యాన్ని దెబ్బతీసేదిగా మారకూడదని చెప్పారు. సమాజంలోని ప్రతికూల పరిస్థితులు తమ పురోగతిని అడ్డుకోకుండా జాగ్రత్తపడాలని, పాఠశాలలు, కళాశాలల్లోనూ చదువుకు అనుకూలమైన వాతావరణం ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఎంచుకున్న రంగం ఏదైనా, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని విజయవంతంగా స్థిరపడాలనే సంకల్పాన్ని కలిగి ఉండాలని తెలిపారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత కనీసం ఒక్క పేద విద్యార్థి విద్యాభ్యాసానికి సహాయం చేయాలని పరిపూర్ణానంద స్వామివారు పిలుపునిచ్చారు. చదువుకోవాలనే ఆసక్తి, ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులు, సరైన కుటుంబ నేపథ్యం లేక అవకాశాలకు దూరమవుతున్న బాలబాలికలను గుర్తించాలని సూచించారు.అటువంటి విద్యార్థులకు అవసరమైన విద్యా సహాయం అందించి, వారు స్వతంత్రంగా నిలదొక్కుకునే వరకు అండగా ఉండాలని చెప్పారు. సహాయం చేసే ముందు నిజంగా అవసరంలో ఉన్నవారిని గుర్తించడం ముఖ్యమని పేర్కొన్నారు. మనం ఎదగడానికి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉపాధ్యాయులు, సమాజం, దైవానుగ్రహం తోడ్పడతాయని గుర్తుచేస్తూ, మన ఎదుగుదలలో సమాజానికి కూడా భాగస్వామ్యం ఉందనే బాధ్యతతో జీవించాలని హితవు పలికారు.ఒక విద్యార్థికి విద్యను అందించి, అతడు లేదా ఆమె జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేలా చేయడం అత్యంత సంతృప్తినిచ్చే సేవ అని చెప్పారు. సంపాదన, వ్యక్తిగత విజయాలతో పాటు ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన విజయానికి నిదర్శనమని వివరించారు. శ్రీపీఠంలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న మహాసరస్వతీ పూజా కార్యక్రమం 1999లో ఒక సంకల్పంతో ప్రారంభమైందని స్వామివారు తెలిపారు. విద్యార్థులందరినీ ఒకే వేదికపై సమీకరించి, వారితో సామూహికంగా పూజలు చేయిస్తూ, విద్య, క్రమశిక్షణ, జీవిత లక్ష్యాలు, సేవాభావం వంటి అంశాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. గత 27 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న అనేక మంది విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని, దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాల్లోనూ స్థిరపడ్డారని తెలిపారు. ప్రస్తుత విద్యార్థులు కూడా అమ్మవారి అనుగ్రహంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.శ్రీపీఠంలో వేలాది మంది విద్యార్థులు ఒకేచోట సమావేశమైనప్పటికీ, అక్కడి వాతావరణం, నిర్వహణ, క్రమశిక్షణ కార్యక్రమాన్ని ప్రశాంతంగా కొనసాగించేందుకు తోడ్పడుతున్నాయని వివరించారు. విద్యార్థులు తమ ఇళ్లలోనూ, విద్యాసంస్థల్లోనూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ, ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రవర్తించాలని సూచించారు. మంచి వ్యక్తిత్వమే నిజమైన ఉన్నత స్థానం జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవడంతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని పరిపూర్ణానంద స్వామివారు విద్యార్థులకు సూచించారు. ఇతరులను బాధపెట్టకుండా జీవించడం, అవసరమైన వారికి సహకరించడం, గౌరవప్రదంగా ప్రవర్తించడం, ఇతరుల జీవితాలకు మంచి మార్గాన్ని చూపించడం వంటి లక్షణాలను అలవరచుకోవాలని చెప్పారు. శారీరక ఆరోగ్యం, మానసిక సమతుల్యత, జ్ఞానం, సృజనాత్మకత, కుటుంబంలో ప్రశాంతత, జీవితంలో ఉన్నత లక్ష్యాలు నెరవేరాలని సంకల్పించుకోవడంతో పాటు, అంతఃకరణ శుద్ధితో దైవాన్ని స్మరించాలని వివరించారు మహాసరస్వతీ పూజలో భాగంగా విద్యార్థులకు కుంకుమార్చన విధానాన్ని వివరించిన స్వామివారు, ప్రతి అర్చనను ఏకాగ్రతతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. అమ్మవారిని ఆవాహన చేసుకొని, ఆమె అనుగ్రహాన్ని కోరుకుంటూ పూజలో పాల్గొనాలని తెలిపారు. 108 నామాలతో నిర్వహించే అర్చన ద్వారా జ్ఞానం, సంతోషం, సంతృప్తి, సంకల్పబలం, జీవితంలో సానుకూల మార్పులు కలగాలని ప్రార్థించే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొని, తమ భవిష్యత్తు లక్ష్యాల సాధనకు సంకల్పం చేసుకున్నారు. అనంతరం విద్యార్థులకు ప్రసాదంగా వెజిటబుల్ రైస్, పండ్లు అందజేసి, అమ్మవారి దర్శనం అనంతరం సురక్షితంగా ఇళ్లకు వెళ్లేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

